# నిజం చెబుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

Nijam News Voice of Truth

సూర్యాపేట | మంగళవారం | 15-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 46 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### భూమన ఆరోపణలు...

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ పాలనలో పలు విభాగాల్లో భారీ ఎత్తున అవకతవకలు, తీవ్రమైన నిర్లక్ష్యం చోటుచేసుకున్నాయని టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) జె. శ్యామలరావు సంచలన ఆరోపణలు చేశారు. తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై, ముఖ్యంగా గోశాల నిర్వహణ, ఐటీ విభాగం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై పలు కీలక విషయాలను



## హింస, మరణాలపై దర్యాప్తు చేయాలి

- వక్ఫ్ బిల్లును నిరసిస్తూ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టులో పిటిషన్
- ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- హింసను నివారించేలా కోర్టు చర్యలు తీసుకోవాలని కోరిన సుప్రీంకోర్టు న్యాయవాది

న్యూఢిల్లీ,ఏప్రిల్14,(నిజం చెపుతాం) వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్లో పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ హింస కారణంగా ముర్షిదాబాద్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేయించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.బెంగాల్‌లో హింస, మరణాలపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు న్యాయవాది శశాంక్ శేఖర్ ఝా కోరారు. కోర్టు పర్యవేక్షణలో ఈ విచారణ కొనసాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు, హింసను నివారించేలా కోర్టు చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్‌లో కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి.

# భూభారతి పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



- ధరణి' ఎన్నో సమస్యలకు కారణమైంది:
- ఎంతో అధ్యయనం చేసి కాంగ్రెస్ భూచట్టాలను చేసిందన్న రేవంత్ రెడ్డి
- రెవెన్యూ సిబ్బందిని తమ ప్రభుత్వం పూర్తిగా విశ్వసిస్తుందన్న ముఖ్యమంత్రి రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను వ్యతిరేకం

హైదరాబాద్,ఏప్రిల్14,(నిజం చెపుతాం) గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన ధరణి చట్టం ఎన్నో సమస్యలకు కారణమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రెవెన్యూ సిబ్బందిని దోషులుగా చూపే విధానానికి తాను వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. 'భూభారతి' పోర్టల్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను రూపొందించిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను సృష్టించి ధరణిని తీసుకువచ్చిందని ఆరోపించారు.ఈ భూభారతి చట్టాన్ని 69 లక్షల మంది రైతుల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రి రెవెన్యూ సిబ్బందిని ఎన్నో విధాలుగా అవమానించారని, వారిని ప్రజలను దోచుకునే వారిగా చిత్రీకరించారని విమర్శించారు. రెవెన్యూ సిబ్బందిని తమ ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేసిన రెవెన్యూ సిబ్బంది కూడా ఉన్నారని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పామని గుర్తు చేశారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం, అధికారులు వేర్వేరు కాదని గుర్తించాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వం కలిసి పనిచేస్తేనే ఏదైనా విజయవంతమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషికి ఆధార్ వలె ప్రతి భూమికి భూధార్ తీసుకువస్తామని, ప్రతి భూమికి కచ్చితమైన సరిహద్దులతో రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమిచుట్టూనే తిరిగాయని పేర్కొన్నారు. భూ గరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని గుర్తు చేశారు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేద ప్రజలకు పంచిందని ఆయన వివరించారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ...



- నేటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు
- జీవో మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి
- ఈరోజు నుంచి భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర
- సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశాం
- కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశాం

హైదరాబాద్,ఏప్రిల్14,(నిజం చెపుతాం) సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోను విడుదల చేసి, మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు వారు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారని, కానీ ఏ ఒక్క పార్టీ కూడా దీనిని ముందుకు తీసుకువెళ్లలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ఈ రోజు నుంచి అమల్లోకి వస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని ఆకాంక్షించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కొన్ని వేల విజ్ఞప్తులను స్వీకరించి వాటిని అధ్యయనం చేశామని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.

# పండగపూట పస్తులేనా?

- రెండు రాష్ట్రాల్లో వేతనాలు రాక హోంగార్డుల బాధలు
- కుటుంబ పోషణకు అప్పులు చేస్తున్న హోంగార్డులు
- 2014లో 36వేలు, ప్రస్తుతం 31 వేలకు చేరిన సంఖ్య
- 2016 నుంచి నిలిచిన కారుణ్య నియామకాలు
- ఆధారం లేక వీధిన పడుతున్న హోంగార్డుల కుటుంబాలు
- పరస్పర బదిలీలకు తెలుగు రాష్ట్రాల్లో కుదరని ఏకాభిప్రాయం



ఏపీ, తెలంగాణలో హోంగార్డులకు ఇంకా వేతనాలు అందలేదు. 14 వ తేదీ దాటినా.. తెలుగు రాష్ట్రాల్లో వేతనాలు ఖాతాల్లో జమకాక నానా ఇబ్బందులు పడుతున్నారు. చాలీచాలని వేతనాలతో తెలుగు రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి పండగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి. హైదరాబాద్, అమరావతి వంటి నగరాల్లో విధులు నిర్వహిస్తూ.. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన దయనీయ స్థితికి దిగజారుతున్నారు. వాస్తవానికి ఏపీ, తెలంగాణలో 2వ తేదీలోగానే వేతనాలు అందేవి. కానీ, ఈ నెల 14వ తేదీ దాటినా జీతం అందక సతమతమవుతున్నారు. దీనికితోడు పాత హామీలు అమలు కాక మరింత కుంగిపోతున్నారు.పడిపోతున్న సంఖ్య...!బందోబస్తులు, ట్రాఫిక్, సభలు, సమావేశాలు, ఎన్నికల డ్యూటీలు ఇలా.. పోలీసు డిపార్ట్‌మెంట్ ప్రతీ పనిలో హోంగార్డులు ముందుంటారు. ఎండనకా..వాననకా పోలీసులతో సమానంగా ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మరీ వ్విధులు నిర్వహిస్తున్నారు. అయినా, వీరిని ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగానే గుర్తిస్తారు. ఇప్పటికీ వీరికి సరైన కార్డులు లేకపోవడం వీరి దయనీయ పరిస్థితికి నిదర్శనం. విభజన ముందు, తరువాత వీరిపై వివక్ష కొనసాగుతూనే ఉంది. 2014లో ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 36,000 మందికిపైగా హోంగార్డులు ఉండేవారు. ఈ సంఖ్య ఇపుడు సుమారు తెలంగాణలో 16000 కాగా, ఏపీలో 15000గా ఉంది. వీరిలో చాలామంది మరణించగా, కొందరు మాత్రం రాజీనామా చేశారు. 2016 నుంచి తెలంగాణలో కారుణ్యనియామకాలు నిలిచిపోయాయి. మరోవైపు ఏపీలోనూ ఈ ఏడాది జనవరి నుంచి ఆగిపోయాయి. దీంతో మరణించిన వందలాది హోంగార్డుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో రోడ్డున పడ్డాయి. రెండు రాష్ట్రాల్లో వీరిని ఆదుకునే నాథుడు లేకుండా పోయారు. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల్లో కారుణ్య నియామకాలు అమలవుతుండటం గమనార్హం. తెలంగాణలో ఉమ్మడి జిల్లాలు విభజన అనంతరం ఆర్డర్ టూ సర్వ్ పేరిట కొత్త జిల్లాలకు ప్రతీరోజూ వందలాది కి.మీ ప్రయాణం చేయాల్సి వస్తుంది. తీరా ఇంటికి వచ్చాక బందోబస్తు డ్యూటీలు వేస్తున్నారు.భద్రత ఏదీ..?వాస్తవానికి తెలంగాణలో వీరి పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. వీరిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించడం లేదు. టీఏ, డీఏ, హెచ్ఆర్ఏలు ఏమీ ఉండవు. ఆఖరికి పదవీ విరమణ చేస్తే.. కనీసం రూపాయి కూడా చేతికివ్వరు. ఇటీవల ప్రకటించిన హెల్త్ కార్డులు ఇంకా అమలు కాలేదు. యూనిఫాం అలవెన్స్ రావడం లేదు, కనీసం టోపీ, బూట్లు కూడా వీరే కొనుక్కుంటున్నారు. ఇక ఏపీ తెలంగాణకు 400 మంది, తెలంగాణ నుంచి ఏపీకి దాదాపు 500 మంది హోంగార్డులు సొంత రాష్ట్రానికి వెళ్లాలని 11 ఏళ్లుగా కోరుతూనే ఉన్నారు. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంలకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా.. వీరి విషయంలో ఏ ముఖ్యమంత్రీ చొరవ తీసుకోవడం లేదు.

# సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి

- పక్కనే కృష్ణమ్మ ఉన్నప్పటికీ తెలంగాణకు ఫలితం లేకుండా పోయింది
- తాగునీరు లేక గొంతులు తడారిపోతున్నాయని వ్యాఖ్య
- ఇది కాంగ్రెస్ పెట్టిన శరగోపం అని విమర్శ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కన పెట్టింది



హైదరాబాద్,ఏప్రిల్14,(నిజం చెపుతాం) మనకు పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికీ తెలంగాణకు ఫలితం లేకుండా పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, తాగునీరు లేక గొంతులు తడారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కన పెట్టిందని ఆరోపించారు.ఇది కాలం పెట్టిన శాపం కాదని, తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన శరగోపం అని మండిపడ్డారు. జాగో తెలంగాణ జాగో అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కరవు అని, కరవు అంటే కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్‌పై కోపంతో కాళేశ్వరం పునరుద్ధరణ పనులను నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



వలిగొండ ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ పూలమాలవేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్14,(నిజం చెపుతాం):**ప్రపంచ మేధావి న్యాయ కోవిధుడు భారత రాజ్యంగా నిర్మాత దళితులఆరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఐఎన్టియుసి నారాయణపూర్ మండల అధ్యక్షులు డొల గణేష్ పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలిలర్పించారు.ఈకార్యక్రమంలో మాట్లాడుతు ఆరోజుల్లో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఎన్నో అవమానాలను తన జ్ఞానంతో తన సమర్ధతతో సమాదానం చెబుతూ భారత దేశప్రజలు ఈ ప్రజాసౌమ్య దేశంలో వారు స్వేచ్చను అనుభవిస్తున్నారంటే ఆది కేవలం అంబేద్కర్ గారి త్యాగం వల్లనే అని కొనియాడారు.అనంతరం చిమిర్యాల గ్రామంలో జైభీం సోసైటీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో జైభీమ్ సొసైటీ అధ్యక్షులు దొల ముత్యాలు. ఉపాధ్యాక్షులు సింగపంగా మల్లేష్,జెండావిష్కరణలో పాల్గొని కేకు కేట్చేసి పిల్లలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమములో గడ్డం స్వామి,దొల సాలయ్య,రాజు,సందీప్,సాయిరాం,తదితరులుపాల్గొన్నారు



**వలిగొండ ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిత్రకంటి యాదయ్య పార్వతమ్మ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల యువకులు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**సంస్థాన్ నారాయణపురం,కొత్తగూడెం,ఏప్రిల్14(నిజం చెబుతాం):**సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామం గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రహణంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు గణం అంజయ్య,విలేజ్ సెక్రెటరీ సంతోష్,మర్ల లింగుస్వామి,జంగయ్య,ఆశవర్కారు నాగమణి,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**డిండి ఏప్రిల్14, నిజంచెపుతాం:**డిండి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ అంటరానితనం సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాట కోసం సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఆంజనేయులు, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, శివాజీ, అజయ్, వెంకటయ్య, గుమ్మకొండ సుధాకర్, మూడి లింగం, రామస్వామి, పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు



***డిండి ఏప్రిల్,14 నిజంచెపుతాం:***డిండి మండల కేంద్రములో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా డిండి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయునికి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. డిండి మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లె శైలేష్ మాట్లాడుతూ అణగారిన

**ఆలేరు ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)**అక్షరమే ఆయన ఆయుధం ఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనం దేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను,మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత,భారత దేశ భాగ్య విధాత,భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆ మహనీయుడికి సమనస్సుతో వారి విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నవ సామాజిక వేత్త కుంతావత్ కమలాకర్.





**చౌటుప్పల్,ఏప్రిల్ 14(నిజం చెపుతాం):** భారతరత్న,భారత రాజ్యంగ నిర్మాత,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.మన్మథ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.మన్మథ కుమార్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి అంబేద్కర్ స్పూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి,మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని పిలుపునిచ్చారు.

**నకిరేకల్ ఏప్రిల్ 14( నిజం చెబుతాం )**భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగ సామాజిక బాధ్యతతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సామాజిక కోణంలో వర్గీకరణ బిల్లుపై %+.ా%. అమలు చేసినందుకు వారికి మరియు సహచర మంత్రులకు,కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలులుతెలియజేసిన
దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తుర్కపల్లి,ఏప్రిల్ 14 (నిజం చెపుతాం):**మండల కేంద్రము తో పాటు గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ని అంబేద్కర్ యువజన సంఘం ల ఆధ్వర్యంలో మహనీయునికి విగ్రహానికి పూలమాలలు వేసి ఒక పండగల జయంతి వేడుకలు నిర్వహించారు.మండలం లోని దత్తాయిపల్లి దార్ల దుర్గయ్య అధ్యక్షతన నిర్వహించగా మాజి ఎంపీటీసీ కరుణాకర్, మాజి ఉపసర్పంచ్ ఎరుకల వెంకటేష్



**మునుగోడు ఏప్రిల్ 14 (నిజం న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్ధి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్ లు సంఘం సభ్యులతో, గ్రామస్తులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళు లర్పించారు..అనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు..బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాదించాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల నరసింహ, బొల్లు సైదులు,ముచ్చపోతుల శ్రీకాంత్, రెడ్డిమల్ల యాదగిరి, బేరి రవీందర్, పెరుమాళ్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివరాజు,పెరుమాళ్ల ప్రతాప్, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు,కట్ట నరసింహ, ముచ్చపోతుల తరుణ్,గంగుల కృష్ణయ్య,, పాల్గొన్నారు...

**ఆలేరు ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)**స్వాతంత్ర భారతవనిని ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక ఆర్థిక



గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**చౌటుప్పల్,ఏప్రిల్ 14(నిజం చెపుతాం):** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ సంఘ కార్యాలయంలో సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక,న్యాయ, రాజకీయ రంగాలలో సమన్యాయం ఉండాలని ఆకాంకించి,భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం,గుండెబోయిన రూపమ్మ-మల్లయ్య, సంఘ కార్యదర్శి వై.రమేష్,సిబ్బంది మలిగే మహేష్, బి.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





రాజకీయ స్వేచ్ఛలను ప్రసాదించిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్.బి.ఐ బ్యాంక్ సమీపంలోని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చేర్మెన్ వస్పరి శంకరయ్య,ఆలేరు బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,కొలుపుల హరినాథ్,పత్తి వెంకటేష్,పంతం కృష్ణ,జింకల రామకృష్ణ,సరాబు సంతోష్,కుతాటి అంజన్,బేతి రాములు,జూకంటి శ్రీకాంత్,జూకంటి ఉప్పలయ్య,ఎండి.ఫయాజ్,బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి

**- డాక్టర్ శివప్రసాద్ తెలంగాణ రాష్ట్ర హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్డు లోగల అంబేద్కర్ విగ్రహానికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర భారత వానికి రాజ్యాంగాన్ని అందించడానికి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికై ప్రపంచంలోనే వివిధ దేశాల రాజ్యాంగాలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, భారతదేశానికి అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందిచినటువంటి మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుతూ బలహీనవర్గాలు రాజాధికారాన్ని సాధించినప్పుడే అతనికి ఘనమైన నివాళులు అని ప్రతి ఒక్కరు అతను ఇచ్చినటువంటి అవకాశాలను వినియోగించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు,మార్గం వెంకటేష్,శ్రీను,నిజం న్యూస్ రిపోర్టర్ కూచిమల్ల భగవంత్,కూచిమల్ల సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడి సేవలో ఎస్ బీఐ చైర్మన్ శ్రీనివాసు శెట్టి





**-దేవస్థానానికి 16 లక్షల విలువ గల బ్యాటరీ వాహనాల అందజేత**

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 14(నిజంచెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఈవో భాస్కరరావు స్వామివారి ఫోటో అభిషేకలను ప్రసాదం అందజేశారు. అంతకుముందు (సి ఎస్ ఆర్ ఫండ్స్) తో భక్తుల సౌకర్యార్థం ఒక్కొక్కటి 8 లక్షల విలువచేసే రెండు బ్యాటరీ వాహనాలు దేవస్థానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బీ ఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



# భువనగిరిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు

## భారత ప్రస్థానానికి మార్గదర్శి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..ఇంజ మహేష్



యాదగిరిగుట్ట,ఏప్రిల్14(నిజంచెపుతాం)భారత ప్రస్థానానికి మార్గదర్శి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంజన్ మహేష్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.అంబేద్కర్ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు బలహీనులకు బలం, నిస్సహాయకులకు ఆశ,సామాజిక సమానత్వానికి శాశ్వత పునాది అని అన్నారు.యువత డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలను నేర్చుకొని ఆ దారిలో నడవాలని,విద్య, నైతికత, సామాజిక న్యాయం ఇవే మనకు ఇచ్చిన పాఠాలు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,కలెక్టర్ హనుమంతరావు,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ,కొండపల్లి సురేష్,నాయకులు బర్రె నరేష్,మంద భాను తదితరులు పాల్గొన్నారు.

**- తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**
**- జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున జై భీమ్ స్ఫూర్తి యాత్ర**
**- పట్టణ అంతట సామాజిక సేవా కార్యక్రమాలు కళాకారుల ధూంధాములు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అణగారిన వర్గాల బానిస సంకెళ్లను తెంచి దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం,సౌభ్రాతృత్వం,సమాన హక్కులు కల్పించిన మహనీయుడు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను భువనగిరి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా నుండి నల్గొండ చౌరస్తా,పాత బస్టాండ్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు ధూమ్ దాంతో చేపట్టిన జై భీమ్



స్ఫూర్తి యాత్రలో దళిత సంఘాలు,విద్యార్థి, యువజన,ఉద్యోగ, కార్మిక,కర్షక సంఘాల నాయకులు భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జై భీమ్,జై భీమ్ అంటూ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని, సమ సమాజం నిర్మాణం, కుల రైత సమాజం నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన పితామహుడు అని, ప్రపంచంలోనే అతిపెద్ద



రాజ్యాంగ నిర్మాణం అందించిన గొప్ప మేధావని,సమ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేశారని వారి ఆశయాలు ప్రతి ఒక్కరూ అమలకు కృషి చేయాలని అన్నారు. జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రముఖ కూడలిలో అన్నదానాలు మజ్జిగ ప్యాకెట్లు త్రాగునీరు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ,జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మండల నాయకుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,పల్లెర్ల యాదగిరి,పడిగల ప్రదీప్,ఈరపాక నరసింహ,సామల రవి, మాజీ కౌన్సిలర్లు చైర్మన్లు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు





**- రాజ్యాంగాన్ని మార్చాలని చూసే మనువాదుల్లారా ఖబర్దార్**
**- జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14(నిజం చెపుతాం)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,నిర్వహించి న ర్యాలీలో,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ.ఇంతియాజ్ అహ్మద్,ఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరంఅంబేద్కర్ విగ్రహానికి పూలదండ,వేసి ఘనంగా నివాళు లర్పిం చడంజరిగింది. ఈసందర్భంగా,ఇంతియాజ్ మాట్లాడుతూ...డాక్టర్,బీఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుం బంలో పుట్టినా ఎదురు చూపులు,కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన, అవమానాలతో నిరంతరం పోరాడుతూ.. స్వయంకృషితో పైకి వచ్చారని,అదే విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు. ఉన్నతాధికార హోదాలు,ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించ డానికి,చట్టం, ముందు అందరూసమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తర తరాలుగా,మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు అవమానాలకు,అన్యాయానికి అత్యాచా రాలకు,గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. అలాగే ఆర్ఎస్ఎస్,బిజెపి లాంటి దుష్ట శక్తులు మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని దీనిని,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలు ఏకమై అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు,ఎండీ.అమీన్ మెమన్,ఎండీ.సిరాజ్, ఎండీ.గయాజ్,ఎండీ.ఇస్తియాక్ ఎండీ.రాషెద్,ఇమ్రాన్ ఖాన్ మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజిపేట,టంగుటూరు తో పాటు పలు గ్రామాలలో అకస్మాత్తుగా కురిసిన ఆకాల వర్షాల కారణంగా వరి పంటలు,మామిడి,సపోటా తోటలను,కూలిన ఇళ్లను సందర్శించి నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లకు ఫోన్ చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంటను తోటలను నష్టం అంచనా వేయాలని ఆదేశాలిచ్చారు.కౌలు తీసుకుని వ్యవసాయం చేసిన రైతులు కన్నీరు మున్నీరవుతుంటే బీర్ల అయిలయ్య వారిని



ఓదార్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తమని ఆదుకుంటుందని భరోసానిచ్చరు.

## ప్రజాస్వామ్య రక్షణే, జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం..

- బుడిగే పెంటయ్య గౌడ్

రాజపేట,ఏప్రిల్ 14(నిజంచెపుతాం)రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జై బాపు స్వాసంత్రం తీసుకొచ్చిన మహానుమవుడు మహాత్ముడు,జై బీమ్ రాజ్యాంగ నిర్మాత గా అన్ని కులాలకు మతాలకు వెనుకబడిన వర్గాలవారికి రాజ్యాంగంతో సమాన హక్కులు కల్పించిన మేధావి జన హృదయాలలో నిలిచిన మహానుభావుడు జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగాన్ని కొత్తమంది వారికి అనుకునంగా మార్చలన్న విధానంతో ఉన్నవారి ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని.మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవాలి రాజ్యంగా విలువలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో




గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేశ్,మాజీ సర్పంచ్ శ్రవణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్,కటకం ప్రశాంత్,నరేందర్,గణేష్,బల్ల మురళీ,వెంకటేష్, కటకం శివ, డొంకెన భాస్కర్, చిన్న పోచయ్య,సంపత్,భాస్కర్,రచ్చ నర్సింలు,గణేష్,యాదగిరి మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**- అన్నద్దాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14(నిజం చెపుతాం)భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పచ్చలకట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున అంబేద్కర్ గారి అభిమానులు భీమ్ యాత్ర కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శిగా పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ యండి అవేస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మదర్ చల్లగురువుల రఘుబాబు,నాగారం శంకర్,వడిచర్ల కృష్ణ యాదవ్,ఐలాపురం బాబు,బర్రె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 14(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీమ్ యాత్ర వచ్చిన కార్యకర్తలుకు మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ పాల్గొని వారి చేతుల మీదుగా మజ్జిగ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేసారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,కూర వెంకటేష్,ఈరపాక



నర్సింహా,వాడిచార్ల కృష్ణ యాదవ్,తాడూరి నర్సింహా,సతీష్,గ్యాస్ చిన్న,హీరకర్ రమేష్ తదితరులు పాల్గున్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని పాదయాత్ర చేస్తున్న వీరాభిమాని

**- అతన్ని శాలువాతో సన్మానించిన పట్టణ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్**

చౌటుప్పల్,ఏప్రిల్ 14(నిజం చెపుతాం):శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని,మునుగోడు ప్రజల కోరికే కాకుండా యావత్తు తెలంగాణ ప్రజల ఆకాంక్షైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రివర్గంలో స్థానం కల్పించాలని చౌటుప్పల్ మండల లోని ఆందోల్ మైసమ్మ దేవాలయం నుండి నార్కెట్ పల్లి మండలంలోని చెరువుగట్టు దేవాలయం వరకు పాదయాత్ర చేస్తున్నటువంటి చౌటుప్పల పట్టణ కేంద్రానికి చెందిన బోధన యాదగిరిని చౌటుప్పల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి




నరసింహ గౌడ్ చెరుకు పాలు ఇచ్చి సేద తీర్చి, తర్వాత శాలువ పూలమాలతో సన్మానించి తన ప్రగాఢ విశ్వాసంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని పాదయాత్ర చేస్తున్న సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు 13వ వార్డు పాక చిరంజీవి మరియు మైలారం రాఘవేంద్ర,ఉడతల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**



చౌటుప్పల్,ఏప్రిల్ 14(నిజం చెపుతాం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ,పెండింగ్ లో ఉన్న 5400 కోట్ల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. సోమవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి భవనంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, అనంతరం ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం, మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ... రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని,భారత రాజ్యాంగాన్ని కాపాడాలని,బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చాలని కుట్ర చేస్తుందని అన్నారు.మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కావున దేశంలో అనేక కులాల,మతాల,ప్రాంతాల ప్రజలు ఉన్నారని,బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి మత కలహాలు సృష్టిస్తుందన్నారు.ఒకే దేశం ఒకే భాష ఉండే విధంగా ప్రయత్నం చేస్తుందని,ఈ కుట్రను విద్యార్థి లోకం అంతా వ్యతిరేకించాలని అదేవిధంగా మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి 5400 కోట్ల స్కాలర్షిప్ లు విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. స్కాలర్షిప్ లు విడుదల చేయక ప్రైవేటు డిగ్రీ అధ్యాపకులు డిగ్రీ పరీక్షలను బహిష్కరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు ఆటంకం కాకుండా చూడాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని అన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు పోరాటాలకు రావాలని సూచించారు.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,మాజీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శివకుమార్,బర్రె రాజు మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు,ఈరిగి వరుణ్ తేజ, బండారి విక్రమ్ మండల నాయకులు చింతల మణికంఠ,చీమకండ్ల కిషోర్,వంశీ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులందరికీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.... తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెపుతాం)డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. గ్రామ సభ లో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ముందుగా గ్రామస్తులకు సచివాలయ సిబ్బందికి మరియు భారతీయులందరికీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి శుభా కాంక్షలు తెలియ జేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన బాటలో ప్రతి భారతీయుడు నడుచుకుంటూ దేశాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. దేశంలో వంద కోట్లకు పైబడి విభిన్న జాతులు, కులాలు, మతాల కు చెందిన వారు ఉన్నప్పటికీ అందరూ ఏకతాటి పై నడవటానికి కారణం కేవలం పటిష్టమైన భారత రాజ్యాంగం అని తెలియ జేశారు. అలాంటి శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించిన భారతదేశ ముద్దుబిడ్డ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి అని పిలుపునిచ్చారు. గ్రామ సభ లో పాల్గొన్న సెక్రటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న మరియు గరిగంటి శ్రీనివాసరావు, నాగంజనేయులు లు గ్రామ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభా కాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం- అంబేద్కర్ గారి ఆశయాస్ఫూర్తిని కొనసాగిద్దాం





కాకినాడ,ఏప్రిల్ 14(నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్, ఎస్. అచ్యుతాపురం గ్రామంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో లాయర్ ముఖేష్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు సందీప్,బీసీఐఎల్ సీనియర్ జనరల్ మేనేజర్ తోకల ఆనంద్ కుమార్, రాజా వరపు మహేష్ కుమార్ లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం మేము చాలా అదృష్టంగా భావిస్తున్నామని, ఆ మహానుభావుని యొక్క ఆశయ సాధనకు కృషి చేస్తామని అట్టడుగునున్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు రాజ్యాంగ ఫలాలు , సంక్షేమ పథకాలు అందేటట్లు తమ వంతు కృషి చేస్తామని, ప్రజల సమస్యలపై స్పందించి సమస్యలు పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని వారన్నారు. తోకల ముఖేష్ లాయర్ తల్లిదండ్రులైన సూర్యారావు, మరిడమ్మ పేర్లపై చీరలు అందించడంతో వృద్ధులకు చీరలు ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, తోకల బాబురావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అంబేద్కర్ గారి జయంతి ఉత్సవ సందర్భంగా పిల్లలకు క్విజ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, కబాడీ తదితర ఆటలు పోటీలను నిర్వహించి వారికి బహుమతులు బహుకరించడం జరిగింది. అనంతరం గ్రామంలో ఉన్న అందరూ కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాలకు వందన సమర్పణగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, జై భీమ్ యువజన సంఘ సభ్యులు టి .చిన్ని, కే.రాజు, అన్నవరం, బల్ల వెంకటేశ్వరరావు,వెంకన్న బాబు, గంగారత్నం, భాష, జాన్, బన్నీ, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గుండెకాయ లాంటిది

ఆదోని ఏప్రిల్ 14 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముస్లిం జేఏసీ కన్వీనర్, ఎంఎచ్ పిఎస్ . రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ భవన్ మెయిన్ రోడ్డు పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
జేఏసీ కన్వీనర్ నూర్ అహ్మద్ మాట్లాడుతూ "అంబేద్కర్ దేశంలో ప్రతి పౌరుడికి కులమతాలకు అతీతంగా సామాజిక వర్గానికి,

# డా బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన౨ జిల్లా కలెక్టర్ షణ్మోహన్





కాకినాడ, ఏప్రిల్ 14 (నిజం ప్రతినిధి): కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన డా. బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సాంఘిక సంక్షేమం, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆవరణంలో ఉన్న డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహంలో రూ.29.75 లక్షల నిధులతో చేపట్టిన ఆధునికీకరణ పనులను, రూ.95 లక్షల నిధులతో నిర్మించిన కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు మరింత దృష్టి పెట్టి మిగిలిపోయిన చివరి దశ పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావలన్నారు. అవసరమైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జి. శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ఆర్.జయరావు, డీఈ కె.వెంకటరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఘనంగా డా.బీఆర్. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు..





కాకినాడ, ఏప్రిల్ 14 (నిజం ప్రతినిధి):
భారతదేశ ప్రజలందరికీ మహోత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించి స్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహోన్నతుడు డా.బీఆర్.అంబేడ్కర్ అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి న్యాయ శాఖామంత్రి అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

డా.బీఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా.చిలుకోటి కూర్మయ్య రచించిన అంబేడ్కర్ పై అపోహల సృష్టి.. వాటికి సమాధానాలు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

కాకినాడ జగన్నాధపురం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో చదువుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 956 మార్కులు సాధించిన కే.రాజేశ్వరి, 917 మార్కులు సాధించిన సీహెచ్ దేవిలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ డా.బీఆర్. అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలను మన దైనందిన జీవితంలో ప్రతిరోజు తలుచుకుంటూనే ఉంటామన్నారు. బాల్యం నుంచి ఎదుర్కొన్న కష్టాలు, ఆయన చేసిన పోరాటాలు మనలో నిరంతరం స్ఫూర్తిని నింపుతాయన్నారు. ఏ సమాజంలోనైనా చదువు మాత్రమే ఎలాంటి పోరాటాలు, సమస్యల నుంచైనా గట్టెక్కించగలదని, చిన్న పిల్లలను ఏ సందర్భంలోనూ చదువుకు దూరం కాకుండా చూడాలని ఆయన తెలిపారు. కాకినాడ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ భవన్ కు సంబంధించి త్వరలోనే నిధులు సమకూర్చుకొని ఆధునీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడంతోపాటు రాజ్యాంగఫలాలు అందరికీ దక్కాలని లక్ష్యంతో అలుపెరగని పోరాటం చేసిన నిష్కలంకమైన దేశభక్తుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఆయన యొక్క ఆశయాలు, ఆలోచనలు భావితరాలకు అందించాలని ఉద్దేశంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గాలలోని అసమానతలను తొలగించాలనే ఉద్దేశంతోనే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. కాకినాడ పట్టణంలో ఉన్న అంబేడ్కర్ భవన్ తిరిగి అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కాకినాడలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జి. శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, వివిధ ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కొనసాగుదాం...



బాపట్ల (నిజం చెపుతాం) నవభారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు,బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గార్లతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జై భీమ్,... జై అంబేద్కర్... అంటూ పెద్ద ఎత్తున ప్రజలు నినదించారు. జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ గారి జీవిత ఘట్టాలపై ఫోటోల ప్రదర్శనను అతిథులు తిలకించారు. ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శీతల పానీయాల స్టాల్స్ ను పార్లమెంట్ సభ్యులు,జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి ప్రారంభించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ :- అణగారిన వర్గాల కొరకు ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సిద్ధాంతాలు అనుసరణీయమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణ ప్రదాత, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు.భారత సమాజానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని,భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, లౌకికవాద, గణతంత్ర రాజ్యాంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ గారి కృషి ఉందని,అలాగే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ గారు ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని,సమాజం కోసం ఆయన సిద్ధాంతాలు అందరూ ఆచరించాలని ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ గారు,ఆర్.డి.ఓ. గ్లోరియా గారు,డి.ఎం.%డ%.హెచ్.ఓ.విజయమ్మ,ఎం.ఆర్.ఓ.సలీమా గారు, పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి గారు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు , బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, ఆంధ్రేయ , ఆనంద్ బాబు,కూచిపూడి ఝాన్సీ రాణి, హైమావతి, నజ్మా, మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్..జిల్లా బ్యూరో.. ఏప్రిల్ 14..నిజం చెపుతాం న్యూస్.. నేటి మన జీవన విధానానికి సర్వోత్కృష్టమైన రాజ్యాంగమే బాసటగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అనేక అంశాలపై సర్పంచ్ అద్యక్షతన చట్టబద్ధ గ్రామ సభా సమావేశం నిర్వంచారు. గ్రామ సభలో జరిగిన అంబేద్కర్ వేడుకలకు పిల్లి సుభాష్ చంద్ర బోస్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ రూప కల్పనలోని విశేషాలను వివరించారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును అభినందించారు.గోదావరి కవి డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అంబేద్కర్ జీవితంలో అనుభవించిన ఏ దుస్థితికి భారతీయ పౌరుడు లోను కాకూడదనే ఒకే ఒక్క దృఢ సంకల్పం ఆయన చేత రాజ్యాంగానికి అంకురార్పణ చేయించిందని అన్నారు. సర్వోత్కృష్టమైన మన రాజ్యాంగం నిత్య పూజనీయమని చెప్పారు. ప్రముఖ రచయితలు ఆర్వీవీ రాజా,గరగ రామ కృష్ణ,వే టూ రిపోర్టర్ చల్లా శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ జీవిత విశేషాలను సభకు వివరించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...అంబేద్కర్ యొక్క ఆశయాలు,ఓర్పు సహనం పట్టుదల విజ్ఞానం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అంబేద్కర్ గురించి తెలియజేసారు.అంబేద్కర్ గురుంచి ఎంత అధ్యయనం చేసినా ఇంకా తెలుసుకోవసినది చాలా ఉంటుందని,అందుకే ఇలాంటి వక్తృత్వ పోటీలు నిర్వహించడం వలన అంబేద్కర్ గురించి అనేక విషయాలు తెలుసుకొనే అవకాశం ఉంటుందని చెప్పారు.అనంతరం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ చేతుల మీదుగా అతిథులకు రచయితలకు సత్కార్యాలు నిర్వహించారు.విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్, గ్రామ రెవిన్యూ అధికారి నరహరశెట్టి సత్తిబాబు,ఉ ప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు, దళిత నాయకులు,హసన్ బాద జై భీమ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,సచివాలయం, అంగన్వాడి, రెవిన్యూ,డ్వాక్రా సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దేవుడిచ్చిన వరం అంబేద్కర్

## – మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్: 14– ప్రపంచంలో మరే దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేథావి : ప్రత్తిపాటి.

– గత పాలకులు అరాచకాలు, దౌర్జన్యాలతో ప్రజల స్వేచ్ఛ, హక్కుల్ని కాలరాసి, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించారు : ప్రత్తిపాటి. – రాష్ట్రప్రగతి, ప్రజల శ్రేయస్సే పరమావధిగా కూటమిప్రభుత్వ పాలన సాగుతోంది : ప్రత్తిపాటి

బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తికాదని, మన దేశ ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపచేయడానికి స్వయంగా ఆ దేవుడు మనకు ఇచ్చిన వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలోని పలువార్డులు, పార్టీ కార్యాలయంలో జరిగిన భారతరత్న అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ రచన ద్వారా దేశానికి, ప్రజలకు అందించిన స్వేచ్ఛా, సమానత్వాల వల్లే భారతావని ఖ్యాతి ఖండాంతరాల్లో విలసిల్లుతోందన్నారు. ప్రపంచంలో మరే దేశానికి లేని అత్యున్నత రాజ్యాంగాన్ని అంబేద్కర్ భారతీయులకు అందించారని ప్రత్తిపాటి కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్ట లక్షణం భారత పౌరులుగా మనం అలవరుచుకున్నామంటే దానికి కారణం అంబేద్కర్ మహానీయుడేనని ప్రత్తిపాటి చెప్పారు. దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వాన్ని, సంతోషాన్ని కాంక్షించి, వారి భవిష్యత్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడన్నారు. పాలకులు, ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవించి, నడుచుకోవడం వల్లే దేశమంతా ఒకేతాటిపై ఐకమత్యంగా ముందుకు సాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆ మహానుభావుని ఆలోచనలు, ఆశయసాధనకు అనుగుణంగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, సంతోషం కోసం పాటుపడుతోందన్నారు. గత ప్రభుత్వం బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలే ప్రధానంగా పాలన సాగించిందని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల ప్రజాకంటక విధానాలతో విసిగి వేసారిపోయిన రాష్ట్రప్రజలు, తమకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించే పాలకులే కావాలని భావించి కూటమిప్రభుత్వానికి కనీవినీ ఎరుగని విజయం కట్టబెట్టారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పుల్లారావు స్పష్టంచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, ఇనగంటి జగదీష్, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమల రవి, కొండా వీరయ్య, పొంగులూరి వెంగళరాయుడు, గంగా శ్రీనివాసరావు, కొల్లిశెట్టి శ్రీను, బడుగు జాకోబురాజు, పిల్లి కోటేశ్వరరావు, కాన్సిలర్ లు, పార్టీ నాయకులు, పలువురు య.సి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి యూనిట్ సందడి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 14:కాకినాడలోని శ్రీ తిరుమల థియేటర్లో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్ర యూనిట్ సభ్యులు సందడి చేశారు. సోమవారం ఉదయం ప్రదర్శనకు చిత్ర నటీనటులు కథానాయకుడు ప్రదీప్ మాచిరాజు, కథానాయకి దీపిక పిల్లిలతో పాటు దర్శకులు నితిన్-భరత్, చిత్ర పంపిణీ దారులు, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల థియేటర్లో మధ్యలో కొంతసేపు చిత్ర యూనిట్ సినిమా ప్రదర్శనను తిలకించింది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు ప్రదీప్ మాట్లాడుతూ చిత్రం పూర్తి స్థాయిలో వినోదాత్మకంగా ఉంటుందని అందువల్ల ఇటువంటి చిత్రాన్ని ప్రోత్సహించి పరిశ్రమ అభివృద్ధి సహకరించాలని ప్రేక్షకులను కోరారు. రివ్యూలు, రేటింగుల కంటే ప్రేక్షకుల చప్పట్లే మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని చెప్పారు. అనంతరం చిత్ర యూనిట్ సభ్యులను థియేటర్ యాజమాన్యం, పంపిణీదారులు సన్మానించి అభినందించారు. ఈ చిత్రానికి ఆదరణతో పాటు వసూళ్లు కూడా బాగా పెరుగుతున్నాయని యూనిట్ ఆనందం వ్యక్తం చేసింది ఈ కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం గుప్తా, మేనేజర్ శంకర్, ప్రతినిధి వెంకట్, తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 14: భారతదేశ ప్రజలందరికీ మహోత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించి స్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి న్యాయ శాఖామంత్రి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు), ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు చిలుకోటి కూర్మయ్య రచించిన అంబేద్కర్పై అపోహల సృష్టి వాటికి సమాధానాలు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కాకినాడ జగన్నాధపురం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో చదువుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 956 మార్కులు సాధించిన కే రాజేశ్వరి, 917 మార్కులు సాధించిన సీహెచ్ దేవిలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను మన దైనందిన జీవితంలో ప్రతిరోజు తలుచుకుంటూనే ఉంటామన్నారు. బాల్యం నుంచి ఎదుర్కొన్న కష్టాలు, ఆయన చేసిన పోరాటాలు మనలో నిరంతరం స్ఫూర్తిని నింపుతాయన్నారు. ఏ సమాజంలోనైనా చదువు మాత్రమే ఎలాంటి పోరాటాలు, సమస్యల నుంచైనా గట్టెక్కించగలదని, చిన్న పిల్లలను ఏ సందర్భంలోనూ చదువుకు దూరం కాకుండా చూడాలని ఆయన తెలిపారు. కాకినాడ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్కు సంబంధించి త్వరలోనే నిధులు సమకూర్చుకొని ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడంతోపాటు రాజ్యాంగఫలాలు అందరికీ దక్కాలని లక్ష్యంతో అలుపెరగని పోరాటం చేసిన నిష్కలంకమైన దేశభక్తుడు అంబేద్కర్ అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఆయన యొక్క ఆశయాలు, ఆలోచనలు భావితరాలకు అందించాలని ఉద్దేశంతో సీఎం నారా చంద్రబాబు చేస్తున్నారన్నారని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గాలలోని అసమానతలను తొలగించాలనే ఉద్దేశంతోనే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. కాకినాడ పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవన్ తిరిగి అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కాకినాడలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జి శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె సత్యవతి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, వివిధ ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాలను ఆచరించాలి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంగ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బలభద్రపురం హరిజన పేట వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పెద్దలు డోకు బుర్ర రాజారత్నం పర్యవేక్షణలో అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ టీడీపీనాయకులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్బంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే కూటమి ప్రజా ప్రభుత్వ విధానమని మాజీ ఎంపీటీసీ టీడీపీ నాయకులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు.అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ అందరివాడని ఈదేశానికి భవిష్యత్తులో ఏమికావాలి, ఎటువంటి బాటలోనడవాలి బీద, బడుగు, బలహీన వర్గాలు,తాడిత,పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచనచేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు.రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచిన డా.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం, మన అందరికీ ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతమన్నారు.ఇంతటి గొప్ప మహనీయుడి 134వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాల ప్రతిఒక్కరూ సాధనకు కావాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుంగ రామారావు, నల్లమిల్లి సుబ్బారెడ్డి (దత్తుడు )మల్లిడి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వీరఘువా రెడ్డి, సంఘు పెద్దలు రాజా రత్నం, సుబ్బారావు, ఇషాక్ పండు, మెహన్, యూత్ సభ్యులు, నేధురి చిన్న చాపల సతీష్, డోకూబుర్ర సుబ్బారావ్, పెద్దాడ అభి, జై బీమ్ కమిటీ యువత సభ్యులు పాల్గొన్నారు.

# అలయన్స్ శరవణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)ఏప్రిల్ 14: -అసోసియేషన్ అఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-106కి చెందిన అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గవర్నమెంట్ బాయ్స్ ఆనంద నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు, పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శరవణ క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సధనాని, క్లబ్ సభ్యులు పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాళ్ళ. రత్నారావు మాట్లాడుతూ అంబేడ్కర్ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా సమానత్వం, విద్యా ప్రాధాన్యతను యువతలో బలంగా నిలిపే బాధ్యత మనందరిదని తెలిపారు. పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ మునిరెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ దూరదృష్టి, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి గురించి వివరించారు. ఎక్స్టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాల ద్వారా మానవీయ విలువలు పెంపొందించడమే మా లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులుర్ రవి శంకర్ పట్నాయక్, డిఎల్ శాస్త్రి, యన్ వెంకటేశ్వరరావు, వై మురలీధర్, షబ్బీర్, సి కుటుంబరావు, ఎం మనోహర్, ఎం ఈశ్వరి, బి భాస్కరరావు, టిఆర్ టాగోర్, ఎన్వీ సతీష్, కె శ్రీను, కె శ్రీదేవి, కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గుండెకాయ లాంటిది

ఆదోని ఏప్రిల్ 14 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముస్లిం జేఏసీ కన్వీనర్, ఎంఎచ్ పిఎస్ . రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ భవన్ మెయిన్ రోడ్డు పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జేఏసీ కన్వీనర్ నూర్ అహ్మద్ మాట్లాడుతూ "అంబేద్కర్ దేశంలో ప్రతి పౌరుడికి కులమతాలకు అతీతంగా సామాజిక వర్గానికి, ఆచారాలకు తగ్గట్టు హక్కులను కల్పించడం జరిగింది. ఫాసిస్టు ప్రభుత్వాలు ప్రజల హక్కులు లాక్కుంటూ ఉండటంతో ఆ హక్కులను కోల్పోయిన పౌరులు అంబేద్కర్ మాకు ఇన్ని హక్కులు కల్పించారా! అని ఆశ్చర్యపోతున్నారు. ఏదైనా కోల్పోతే గాని దాని విలువ తెలియదు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి ఆత్మ వంటిది రాజ్యాంగాన్ని అంతం చేస్తే ఇక భారత దేశపు మూల స్వరూపాన్ని అంతం చేసినట్లే కాబట్టి భారతదేశాన్ని రక్షించుకోవాలంటే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ఒకటే మార్గమని దేశ ప్రజలకు పిలుపునిస్తున్నాము. అదేవిధంగా అంబేద్కర్ విద్యాభ్యాసం కోసం తమ జీవితాన్ని తమ పిల్లల జీవితాన్ని సైతం పణముగా పెట్టిన అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగాల్ని కూడా మనం మరవరాదు. అంబేద్కర్ అంత గొప్ప విద్యావంతులు కావటానికి మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగాలు ఎంతగానో ఉన్నాయి. ఆ మహనీయురాలికి కూడా ఆదోని ముస్లిం జే.ఏ.సి. నివాళులు అర్పిస్తుంది.నేటి కేంద్రంలో ఉన్న ఫాసిస్టు ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ప్రజలందరూ ఐకమత్యంతో తిప్పి కొట్టకపోతే దేశ ప్రజలకు రాబోయే రోజుల్లో బానిసత్వమే శరణ్యం. లిఈ సందర్భంగా ఆదొని పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతి వనాన్ని, నాలెడ్జి సెంటర్ ను నెలకొల్పాలని ఆదోని ముస్లిం జే. ఏ. సీ. తరఫున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని నూర్ అహ్మద్ ఉపన్యాసించారు . కార్యక్రమంలో ఎమ్.హెచ్.పి.ఎస్ నాయకులు వసీం సాహెబ్, షకీల్ కాంగ్రెస్ నాయకులు ఫరూక్ స్. డి. పి. ఐ.నాయకులు సద్దాం,గౌస్ ఖాన్, నాసిర్ మానవ హక్కుల సంఘం నాయకులు ఖాదర్, యం. ఐ. యం. నాయకులు అర్షద్ న్యాయవాదులు సద్దాం [illegible]స్సేన్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి - డాక్టర్ లయన్ జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ నిజం జిల్లా బ్యూరో..రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ.... అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగ నిర్మాతగా వ్యవహరించిన ఘనత అంబేద్కర్ కి దక్కిందని కొనియాడారు. సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. తరాలు మారిన నిరంతరం భారతీయులు గుర్తుపెట్టుకునే పేరు అంబేద్కర్ కి దక్కిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్



విద్యార్థులు పాల్గొన్నారు.

# మరణం లేని మహా మనిషి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: తోట రాజ రమేష్

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 14ఈరోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు మాత్రమే నాయకుడు కాదని, అన్ని జాతులు ఆయనకు రుణపడి ఉన్నాయని తెలియజేశారు. అలాగే భారతదేశం గర్వంగా చెప్పుకునే ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనలో, భారత రాజ్యాంగం రూపకల్పనలో, అందరికీ ఓటు హక్కు కల్పనలో ఆయన పాత్ర అమోఘం, అనిర్వచనీయం మరియు మాటల్లో చెప్పలేనిది అని అన్నారు. ఆయన సూచించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు అంబేద్కర్ వాది,అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం జనసేన పార్టీ అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు కట్టుబడి పనిచేస్తున్నారు అని అన్నారు. ఆయన కలలు కన్నా సమాజం సాధించినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా



కమిటీ సభ్యులు షేక్ సుభాని, అచ్చుకోల బ్రహ్మ స్వాములు, మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్,కూరపాటి శివశంకర్, ముద్ద యోబు, కరిముల్లా, శ్రీను మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండాల నగేష్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 14పల్నాడు జిల్లా నేడు నరసరావుపేటలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కో-కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలోబాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిది కోట సుబ్బు మాదిగ మాట్లాడుతూ...ఈ దేశ పాలకులకు హెచ్చరికలు జారీ చేస్తూ కనీసం 150 సార్లు రాజ్యాంగాన్ని అమెండ్మెంట్ ఎవరికోసం చేశారరో సమాధానం చెప్పాలని,ఈ దేశంలో ఉన్నటువంటి పేద ప్రజల కోసమా ఉన్నత వర్గాల కోసమా చెప్పాలని ఒకవేళ పేద ప్రజల కోసం చేస్తే ఇంకా ఈ దేశంలో ఆకలి చావులు ఎందుకు ఉంటున్నాయి అని సుబ్బు మాదిగ మండిపడ్డారు..



# ఎందరికో స్ఫూర్తి దాత బి.ఆర్.అంబేద్కర్ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,ఏప్రిల్14,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎందరికో స్ఫూర్తి దాత అని,దేశ హితం కోసం ఆయన పడిన కష్టానికి వెల కట్టలేమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వాడ వాడల ఘనంగా జరిగాయి.అందులో భాగంగా స్థానిక లక్ష్మి టాకీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం మన సమాజంలో పేరుకుపోయిన అంటరాని తనాన్ని రూపు మాపటానికి అంబేద్కర్ చేసిన పోరాటం అసమాన్యమైనదని అన్నారు.ఆరోజుల్లోనే కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకున్నారని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత గా ఆయన చేసిన సేవను వెలకట్టలేమని అన్నారు.అన్ని వర్గాల వారికి స్ఫూర్తి ప్రదాత అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



డి.కే.బాలాజీ,ఎస్పీ ఆర్.గంగాధరరావు,ఆర్టీసి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ,బందరు ఎంపీ.బాల శౌరి,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 14 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామం లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు సనుపసుదర్శన్ వారితోపాటు గ్రామ పంచాయతీ కారాబార్ సత్యనారాయణ దారం నరేష్ దారం జానీ ఈసం స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది యాకూబ్ పాషా అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం

వేలేరు ఏప్రిల్ 14(నిజం న్యూస్)హన్మకొండ జిల్లా స్టేషన్ ఘనుపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సూచనల వేలేరు మండల కేంద్రానికి కోర్డినేటర్ మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో వేలేరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి సంపత్ అధ్యక్షులు వేలేరు మండలం మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ మాజీ ఎంపీటీసీ బిల్లా యాదగిరి, సమన్వయ కమిటీ సభ్యులు మురవత్ లక్ష్మణ్ నాయక్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు ముఖ్య గ్రామస్తులతో కలిసి గ్రామంలోని అన్ని కాలానిలా నుండి పాదయాత్ర నిర్వహించి పాదయాత్ర యాత్ర ముగిసిన తర్వాత అందరూ కలిసి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మూకుమ్మడిగా కలుసుకొని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదలతో అంబేద్కర్ , బాపు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారు సందేశాన్ని ప్రజలకు తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతిని మండల శాఖ అధ్యక్షులు గ్రామ




శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అత్తెన రాజేందర్, మండల,గ్రామ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం

**బిరాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన మహనీయుదు.**
**బిరాజ్యాంగా న్ని రాసి పేద ప్రజల బతుకులు వెలుగులు నింపిన అంబేద్కర్.**
**బిభారత రాజ్యాంగ రూపశిల్పిగా, బహుముఖ ప్రజ్ఞశాలిగా, నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు డాక్టర్ అంబేద్కర్.**
**బి ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.**
**డాక్టర్, మురళి నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14,( నిజం న్యూస్).డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ , ప్రభుత్వ విప్ డా,రామచంద్రనాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి



భరత్ చందర్ రెడ్డి ,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణయాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ , ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.ఈ కర్యక్రమంలోప్రజాప్రతినిధులు,నాయకులు,యువకుల ప్రజా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 14 నిజం చెబుతాం గూడూరు మండలం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా గూడూరు మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగనిర్మాత,ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నాడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను .



అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు వారితోపాటు మండల నాయకులు జిల్లా నాయకులు అనుబంధ సంఘ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణ%శీ%లో భారీ ర్యాలీ






**- ఎమ్మార్పీఎస్‌బిఎల్ హెచ్ పిఎస్ మైనార్టీ సంఘం - డి ఎస్ ఎఫ్ ఐ - ఎం ఎస్ పి -ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ డీజే చప్పులతో భారీ ర్యాలీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 14,(నిజం న్యూస్)బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారీ గజమాల,భారీ పూల వర్షం కురిపించిన డాక్టర్ వివేక్. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ కార్యదర్శి హరి నాయక్,మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్,శ్రీకాంత్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివ వర్మ నాయక్, ఎం ఎస్ పి నాయకులు రజియా,కత్తుల రేణుక, కిసాన్ పరివార్ సంస్థ సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్,మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకన్న వెంకటేశ్వర్లు, డోర్నకల్ కోఆర్డినేటర్ రామ్మూర్తి నాయక్, నరసింహులపేట గణేష్ నాయక్,శంకర్ నాయక్,రవి నాయక్ గోర్ ఈ సేన బిచ్చు నాయక్, మంగిలాల్నాయక్,సతీష్,దేవేందర్,దీపక్,మహేందర్,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం

**- నెహ్రూ నాయక్ బానోత్ భా రా స మండల అధికార ప్రతినిధి కొత్తగూడ**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఏప్రిల్ 14(నిజం న్యూస్)బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు భారత జాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామన్నారు. అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి బీఆర్ఎస్ ప్రభుత్వం,దళితబంధు




సహాపలు పథకాల రూపకల్పన అమలు చేసింది, పదేండ్ల కాలంలోనే మాజీ తొలి సీఎం కె. చంద్రశేఖర రావు గారి బీఆర్ఎస్ ప్రభుత్వానిదే సమసమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా లివారికివే మా నివాలులు అని వారు అన్నారు.

## భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,**
**- ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి**
**- ఏఐసీసీ ఆదేశాల మేరకు, మంత్రి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు**

గోవిందరావుపేట ప్రతినిధి ఏప్రిల్ 14 (నిజం చెపుతాం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం: భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలను స్మరిస్తూ ఘననివాళులు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండలంలోని మచ్చాపూర్, బుస్సాపూర్ మరియు చల్వాయి గ్రామాల్లో ప్రారంభం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగం రాసి అమలులోకి తెచ్చి దేశాన్ని గణతంత్ర్య రాజ్యంగా మార్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీది తర,తరాల తలరాతను మార్చి దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానత్వపు హక్కును ఇచ్చిన అంబేద్కర్ మరియు బాపూజీ గాంధీజీ నినాదాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి అని పిలుపునిస్తూ గ్రామాల్లో ర్యాలీ... గోవిందరావుపేట మండల మచ్చాపూర్, బుస్సాపూర్ మరియు చల్వాయి గ్రామాల్లో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాలు ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి గోవిందరావుపేట మండల ఇంచార్జీలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మరియుకళ్యాణి మాట్లాడుతూ జై భీమ్!! అందరికీ జ్ఞానశిఖరం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు ' మహానేత భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వారు ఈ దేశానికి చేసిన సేవ మహోన్నతమైంది. ఇవాళ ప్రపంచ దేశాలు అంబేద్కర్ ని గౌరవిస్తున్నాయి. భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ పాత్ర మరువలేనిది. అత్యంత మానవీయ విలువలకు దోసిలి పట్టే మహోన్నత భారత రాజ్యాంగాన్ని స్వేచ్ఛా, సౌభ్రాతృత్వం, సమానత్వం భావనల పునాదిగా తీర్చిదిద్దింది ఆయనే. ఈ రాజ్యాంగం ఎప్పుడు గొప్పది అవుతుందంటే, దీనిని సరిగా అమలు చేసినప్పుడని ఆనాడే అన్నారు అంబేద్కర్ నేడు అంబేద్కర్ స్వయంగా రాసిన రచనల గురించి, ఆయన చేసిన ప్రసంగాల గురించి విద్యావంతులు, మేధావులు వెతుక్కొని మరి చదువుతున్నారు. అలాగే ఏఐసీసీ ఆదేశాల మేరకు, మంత్రి సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గోవిందరావుపేట మండల మచ్చాపూర్, బుస్సాపూర్ మరియు చల్వాయి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను, స్వాతంత్ర్యం తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి, గణతంత్ర్య రాజ్యం కోసం అంబేద్కర్ కి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పదవులు, స్వేచ్ఛ, వారు చేసిన త్యాగాల గురించి మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ విధానాలతో ముందుకు సాగుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి వారితో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు.సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని,దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యుత





ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంధాల చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు.బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్ , చారి కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ పూర్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు కొట్టేపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యాము ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, చందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఎం నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రజక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ పేపర్ కర్మాగారాన్ని పునః ప్రారంభించాలి

ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 14:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో2014 లో మూతపడ్డ కమలాపూర్ బిల్ట్ కర్మగారన్ని పునః ప్రారంభించాలని, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏటూరు నాగారం ఐటీడీఏ నుండి కమలాపూర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు కార్మికులతో పాదయాత్రను నిర్వహించడం జరిగింది.1977 లో ఏపీ రేయాన్స్ గా మొదలై థాపర్ కు చెందిన ప్రైవేటు కంపెనీ (బల్లాపూర్ ఇండస్ట్రీ లిమిటెడ్) బిల్ట్ గా పరిణామం చెంది 1980 నుండి ఉత్పత్తిని ప్రారంభించింది. మూడున్నర దశాబ్దాల్లో కంపెనీ 9000 కోట్ల లాభాన్ని అర్జించింది. కానీ నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2014లో బిల్టును మూసి వేయడం జరిగింది. దీంతో కంపెనీలోని దాదాపు 2000 మంది కార్మికులు (పర్మినెంట్,తాత్కాలిక) రోడ్డున పడ్డారు. తరువాత కార్మికుల పక్షాన జేఏసీగా ఏర్పడిన నాయకులు కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు న్యాయపరంగా రావలసిన వేతనాలను రాకుండా చేసి, కార్మికులను ప్రలోభ పెట్టి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికులకు రావలసిన బకాయి పడ్డ వేతనాల్ని రాకుండా మోసం చేయడం జరిగింది. దీనిపై కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా వారికి రావలసిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలని ఆదేశించినప్పటికీ యాజమాన్యం, జేఏసీ నాయకులు, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ వారి జీతభత్యాలు అందలేరు. కంపెనీకి చెందిన జనగాం దగ్గరలోని రఘునాథపల్లి వద్ద గల 64 ఎకరాల భూమిని అమ్మి







కార్మికులకు బకాయి పడ్డ వేతనాల్ని చెల్లించాలని పోరాటం చేసిన ఫలితం లేకుండా పోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం బిల్ట్ కర్మాగారాన్ని తెరిపించి న్యాయం చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే బిల్ట్ కర్మాగారాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినప్పటికి అమలు కాకపోగా కంపెనీకి సంబంధించిన యంత్ర సామాగ్రిని తరలించుకుపోవడం జరిగింది. దీనిపై ప్రశ్నించిన కార్మికులపై కంపెనీ యాజమాన్యం కుట్రపూరితంగా వ్యవహరించి అక్రమ కేసుల్ని బలాయించి భయభ్రాంతులకు గురిచేసింది. ప్రముఖ రాజకీయ నాయకుడొకరు కంపెనీకి చెందిన భూముల్ని కాజేయాలని ప్రయత్నం చేశాడే కానీ కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్మికులకు రావలసిన పాత బకాయిల్ని వెంటనే చెల్లించి కంపెనీని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పునః ప్రారంభించాలని ,కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని , మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొద్దునూరు యాదగిరి, ప్రధాన కార్యదర్శి వి దిలీప్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, పద్మజ, పాలకుర్తి శ్రీనివాస్, లవ కుమార్, కర్ణాటక సమ్మయ్య, యుగేందర్, శంకర్, కరీంనగర్ జిల్లా బాధ్యులు మధు, అచ్యుత్, సదానందం, ఖమ్మం జిల్లా బాధ్యులు ఆదినారాయణ, బెల్ట్ కార్మికులు యాదగిరి, వెంకటనారాయణ, విజయరావు, వెంకటేశ్వర్లు, చౌదరి, బుచ్చిరెడ్డి, చిటికెల కుమారి, లక్ష్మి, అన్నపూర్ణ తోపాటు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

## పంకెనలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మహాదేవపూర్–పలిమెల (భూపాలపల్లి) ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని త్యాగాన్నీ స్మరించుకునీ, పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నేతలు మాట్లాడుతూ..భారత రత్న,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై పోరాడి, రాజ్యాధికార దిశగా బహుజనులు పయనించాలని అన్నారు. మహనీయుల చరిత్ర చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మండలం అధ్యక్షులు పాగె పొట్టయ్య, ప్రధాన కార్యదర్శి పాగె సంతోష్, మోహన్, పాగె రాజయ్య, పాగె శ్రీనివాస్, చిలుముల రాంబాబు, పాగె రామయ్య, రాజయ్య, శ్రీను, రాయపురి రమేష్, రాజేష్, రామచంద్రం, శంకరయ్య, మల్లయ్య, గాంధారి ప్రభాకర్, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 14:
నేడు బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి కార్యక్రమాన్ని కన్నాయిగూడెం మండల కేంద్రంలో నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు గారి అధ్యక్షతన ఇట్టి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వ్యక్తులు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏ ఒక్క జాతికి కులమత,లింగ,వర్ణ భేదం లేకుండా ఈ భూమిపైన నివసించేటువంటి ప్రతి సజీవ మరియు నిర్జీవ రాశులకు సమాన హక్కులు కల్పించి అన్ని సబండ వర్గాల ప్రజలకు వారి హక్కుల కోసం వివిధ స్థాయిలో వారి హక్కులు పరిరక్షించటం కోసం ఆర్టికల్స్ని రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ముఖ్య నాయకుడు,రాజనీతి అజ్ఞుడు,విశ్వ మేధావి,ప్రపంచ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏ ఒక్కరి సొత్తు కాదు అందరివాడు అని వారు రాసిన రాజ్యాంగం ద్వారా నేడు వివిధ రకాల కులాల వారు ప్రతిఫలం మరియు రక్షణ పొందుతున్నారంటే ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి బిక్ష అని ఈ



సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నేతకాని మహర్ కుల హక్కుల పోరాట పరిరక్షణ సంఘం మండల అధ్యక్షులు సునారికారి రాంబాబు ఎస్సీ ఎస్టీ అట్రాసింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ములుగు, జిల్లా నాయకులు జనగం దుర్గారావు, సునర్కాని సాంబశివరావు, మండల ఉపాధ్యక్షులు కావేరి రాంబాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంబాల సమ్మయ్య,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వాసంపల్లి రాంబాబు, చిట్యాల అరుణ్ కుమార్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు ఆలం మురళి, సమ్మయ్య, పెరిక సంఘం జిల్లా నాయకులు చీదరి సుమన్,పల్లా లక్ష బాబు, గడ్డం నగేష్,పల్లా శ్రీను మైనార్టీ జిల్లా నాయకులు అప్సర్ పాష,యాకూబ్ పాషా,కాపు సంఘం మండల నాయకులు తడకల మధుకర్,మాదాసు రాజేందర్,బొగ్గుల సుధాకర్,ఓడ బలిజ సంఘం నాయకులు బోటా నగేష్,ఎర్రల నర్సింగరావు,నరేష్,కుమ్మరి వెంకట్,కుమార్,దుర్గం బైరేష్ ,జాడి నరేష్,వంగల సుమన్,సునార్కని జెలెందర్,కావేరి మోహన్రావు,రవీందర్ దుర్గారావు, జనగాం రామ్మూర్తి , జాడి కుమార్ మరియు అన్ని కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు బడుగు బలహీన వర్గాల మేధావులు యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 14 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ గారు. గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్ట వెంకన్న.ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎం వీరస్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్.టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాస మల్ల రాములు. పేరాల సురేందర్. చప్పట్ల రాము.జిల్లా నాయకులు మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మహాదేవపూర్-పలిమెల (భూపాలపల్లి) ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానీయుని త్యాగాన్నీ స్మరించుకునీ, పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నేతలు మాట్లాడుతూ..భారత రత్న,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై పోరాడి, రాజ్యాధికార దిశగా బహుజనులు పయనించాలని అన్నారు. మహనీయుల చరిత్ర చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మండలం అధ్యక్షులు పాగె పొట్టయ్య, ప్రధాన కార్యదర్శి పాగె సంతోష్, మోహన్, పాగె రాజయ్య, పాగె శ్రీనివాస్, చిలుముల రాంబాబు, పాగె రామయ్య, రాజయ్య, శ్రీను, రాయపురి రమేష్, రాజేష్, రామచంద్రం, శంకరయ్య, మల్లయ్య, గాంధారి ప్రభాకర్, చిన్నారులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- భావితరాలకు స్పూర్తి అంబేద్కర్ - డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**
**- విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను పాఠశాల దశ నుంచే అర్థం చేసుకొని ఆ దిశగా నడవాలని పిలుపు!**
**- అంబేద్కర్ తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని ప్రశంసలు**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 14(నిజం న్యూస్)అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్పూర్తిగా నిలిచారని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ కొనియాడారు.సోమవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.ఈ పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో"భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని ప్రశంసించారు.అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడని ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలని విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను పాఠశాల దశ నుంచే అర్థం చేసుకొని ఆ దిశగా నడవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




మహాదేవపూర్ (భూపాలపల్లి) ఏప్రిల్ 14 (నిజం చెపుతాండాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో, ఆయా గ్రామాల అంబేద్కర్ అభిమానులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా లు పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మండలంలోని సూరారం గ్రామంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ...
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ... అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వాలు నడుస్తున్నాయని, రాజ్యాంగం లోని ప్రతి అంశాన్ని పరిగణలో తీసుకునే ప్రభుత్వాలు ముందుకు వెళ్తున్నాయని గుర్తు చేసుకున్నారుఅణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని, దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి,దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్పూర్తిగా నిలిచారని వారు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,అంబేద్కర్ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి**
**- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (నిజం న్యూస్).భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈసందర్భంగారామచంద్రనాయక్ మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వాంభిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు,ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుద్దేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు



చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్



**- సిపిఎం నాయకులు కోడం రమణ, రమేష్ చంద్ర:**
తంగళ్లపల్లి, ఏప్రిల్14, (నిజం చెపుతాండాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ. జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోను, బద్దెనపల్లి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోడం రమణమాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన, అన్ని వర్గాల ప్రజల సమాన హక్కుల కోసం పాటుపడిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ గారని కొనియాడారు. అనంతరం సిపిఎం తంగళ్ళపల్లి మండల కార్యదర్శి శ్రీ రాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచన విధానాలను వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజలందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమాలలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, మండల కార్యదర్శి శ్రీ రాముల రమేష్ చంద్ర, మండల నాయకులు కూచన శంకర్, అన్నల్దాస్ గంగాధర్, మూషం శంకర్, గూడూరి రవి, కోడం వేణు, ఆడెపు శుభ శేఖర్, కంసాని రవీందర్, నేరెళ్ల రాజు, మరకంటి నర్సయ్య, రాచర్ల వేణు, నరేందర్, రాజు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఎస్పి కిరణ్ ఖరే ఐపిఎస్ ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏ.ఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పి బోనాల కిషన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారనీ, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్పూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, నరేష్, కిరణ్, నగేష్, రత్నం జిల్లా పరిధిలోని



ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్ రాజ్యాంగం పరిరక్షణ యాత్ర ప్రచారం చేపట్టిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 14 బీజేపీ కుట్రలను తరిమికొడదాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం... డా.బి ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి బస్టాండ్ నుండి రామాలయం వరకు ర్యాలీ.. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,మండల ఇంచార్జి పూజారి సురేంద్ర బాబు ...ఈ సందర్భంగా మండల ఇంచార్జి సురేంద్ర బాబు గారు,మండల అధ్యక్షులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య , స్టేట్ ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ గారు పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన,




ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తంగళ్లపల్లి, ఏప్రిల్14, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు (రీ. నే0,638/2017) అధ్యక్షుడు సిరిపాక ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు:




రాజన్న సిరిసిల్ల జిల్లా. ఏప్రిల్ 14,(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రములో 10 వ వార్డ్ చిన్నబోనాలలో చల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవీదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇన్చార్జి నేరెళ్ల శ్రీకాంత్. వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించి వార్డ్ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్. ఈ సంధర్భంగా చల్ల హరికృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు, మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను, రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపణ. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని విచ్చినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని వెల్లడి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని తెలిపిన లీడర్లు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్న నేతలు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ నాయకులు10%ష్ట్ర% వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ పెద్దలు, మహిళా సోదరులు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి, ఏప్రిల్14, (నిజం చెపుతాం)**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోని ఆద్వార్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు. అధే విధంగ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలిని నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.





# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్, ఎల్లారెడ్డిపేట అల్మాస్పూర్ వివిధ గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా అల్మాస్పూర్ లోని కుల సంఘ భవనానికి రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబీరా గౌస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు నిర్దేశించినటు వంటి రాజ్యాంగం యొక్క హక్కులను కాపాడుతూ ప్రజలకు మేలు చేయడం జరుగుతుందని విన్నవించారు. రెండు పార్టీలు అటు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు దోచుకున్న దాచుకున్న బిఆర్ఎస్ నాయకులు రాజ్యాంగాన్ని మార్చుతామని అనడం సిగ్గుచేటని, వారిపై మండిపడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుల, తధితరులు పాల్గొన్నారు.





# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి

### - రఘు అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజిని సూచన మేరకు గోపాల్ పేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎం. రఘు అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 134వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎం. రఘు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్ల మన భారత దేశంలో చాలా చట్టాలకి అతను రచించిన రాజ్యాంగంలోని కొన్ని అంశాలను తీసుకొని చట్టాలను తయారు చేయడం జరిగింది అందులో భాగంగానే ఫండమెంటల్ రైట్స్, ఫండమెంటల్ డ్యూటీస్ గురించి ఈరోజు చాలా కేసులు నమోదు అవుతున్నాయి అమాయకులైన ప్రజల పైన భారత రాజ్యాంగం వ్యతిరేకంగా కేసులు నమోదు చేస్తూ అమాయక ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనదేశంలో మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు మరియు భారత రాజ్యాంగ నిర్మాత కనుక జిల్లా న్యాయ సేవ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ గారికి 134వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి గొప్ప మహానుభావుల యొక్క జన్మదినం



స్మరించుకుంటూ వనపర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.రజిని ఆదేశాల మేరకు గోపాల్ పేట మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత గోపాల్, బాలస్వామి, దేవన్న, మాజీ ఉపసర్పంచి శివ, రాజేష్ గౌడ్, కురుమయ్య, ఓంకార్, అంజి, రాజశేఖర్, మహేష్, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం






### - జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి
### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)భావితరాలకు డా" అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ డా, బి ఆర్,అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారుఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారుబడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశానికి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని చాటిన మహోన్నత దేశ నాయకుడన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఓటు హక్కు గొప్పతనం, ప్రజలే పాలకులను ఎన్నుకునే విధంగా రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంబేద్కర్ గారు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.దళితుల సామాజిక రాజకీయ హక్కులు,భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుంబిగించి దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, జిల్లాపోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటాన్ని పూలువేసి నివాళు లర్పించారు.

# ఘనంగా భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి





### - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే, శివసేన రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక ప్రముఖ భారతీయ న్యాయవాది భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో సోమవారం రోజు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి.వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (1891%–%1956) ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త మరియు అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు. దళిత కుటుంబంలో జన్మించిన ఆయన తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ విద్యను అభ్యసించడానికి అపారమైన అడ్డంకులను అధిగమించి, కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలను సంపాదించారు. అంబేద్కర్ తన జీవితాన్ని కుల అసమానతలపై పోరాడటానికి, దళితుల హక్కుల కోసం వాదించడానికి మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేయడానికి అంకితం చేశారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క సూత్రాలను పొందుపరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1956లో, కుల సోపానక్రమాన్ని తిరస్కరించడానికి బౌద్ధమతాన్ని స్వీకరించారు, లక్షలాది మంది తన మార్గాన్ని అనుసరించడానికి ప్రేరణనిచ్చారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయనను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనసాగిస్తాం అని ఎమ్మెల్యే అన్నారుబిఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో ఎమ్మార్వో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్





### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో జిల్లా ఎస్పీ 0రావుల గిరిధర్ మాట్లాడుతూ లండన్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్ లో డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపకల్పన కమిటీలో సభ్యునిగా ఉన్న అంబేద్కర్ జాతీయ పతాకం మధ్యలో అశోక చక్రం ఉండే విధంగా చూడటంలో అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించాడని గుర్తు చేశారు.విద్యార్థులు ప్రతి ఒక్కరు కనీసం పోస్ట్ గ్రాడ్యూట్ వరకు చదువుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు మరింత అభివృద్ధి సాధించి తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని సూచించారు. అనంతరం కుల సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, ఉపాధ్యక్షుడు భోజరాజు, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ అధికారి మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్, కుల సంఘాల నాయకులు గంధం నాగరాజు, కిరణ్ కుమార్, బోయ వెంకటేష్, రాజారాం, కేశవులు, మహేష్, అక్కమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**- అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఆనాటి కాలములో ఉన్న అస్పృశ్యత, అంటరానితనపై అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా భావి భారతదేశం ఏ విధంగా ఉండాలో ఊహించి ప్రపంచం మెచ్చిన భారత రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని కొనియాడారు. అంతటి మహనీయుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఏడీ మల్లికార్జున రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగంధం గట్టయ్య, సంఘ నాయకులు గంధం నాగరాజు, రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**- ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలుకు 500 రూపాయల బోనస్ లబ్ది పొందాలి**
**- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)రైతులు పండించిన వరి ధాన్యం పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం ఇస్తున్న క్వింటాలుకు 500 రూపాయల బోనస్ లబ్ది పొందాలనివనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం శ్రీనివాసపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. రైతులు పండించిన ప్రతి వరి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని అందువల్ల రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, మాజీ ఎంపిపి శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

- బారాస అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి
అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే చిన్న రాష్ట్రల ఏర్పాటు.బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులు.డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంవల్లనే హరిజన, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం,దక్కిందని,రాజ్యాంగంలో వారు పొందుపరచిన చిన్న రాష్ట్రల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి..

**- గుణమోని గోపాల్ యాదవ్..**



ఏదుల మండలం రిపోర్టర్ 14 (నిజం చెపుతాం)భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏదుల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర గ్రామ పెద్దల సమక్షంలో గోపాల్ యాదవ్, మొగిలి ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి

**- గిరిజన సేవా సంఘం,ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో**
**- చంద్రు నాయక్ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు..**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గిరిజన సేవా సంఘం, ఉద్యోగుల సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జాత్రు నాయక్, శంకర్ నాయక్, ధర్మానాయక్, చంద్రశేఖర్ నాయక్, గోపాల్ నాయక్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



రేవల్లి మండల రిపోర్టర్ 14 (నిజం చెపుతాం)రేవల్లి మండలం నాగపూర్ గ్రామం లో అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి అంబేద్కర్ విగ్రహనికి పుల మాలలు వేసి నివ్వాలర్పించారు అంబేద్కర్ ఆశయాలు భావాలను పంచేవారే నిజమైన వారసులు అని చెప్పారు ఇట్టి కార్యక్రమం లో నాగపూర్ గ్రామ పెద్దలు,యువకులు జి.కోటయ్య, ఎన్.మల్లయ్య, జి. ఆంజనేయులు,జహంగీర్, దొడ్డి రాములు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం స్థానిక అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సి.సి.బి. చైర్మన్ మామిళ్ళ పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ఇతర సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ,వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల అనంతరం ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు నుండి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఒక కమిటీని వేసి వర్గీకరణ పై నేడు ఉ త్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని నల్ల చెరువుకు అంబేద్కర్ పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ హరిజన వాడలు, హరిజన పాఠశాలలు అని పేరు లేకుండా వాటిని అంబేద్కర్ వాడలు, పాఠశాలలు అని నామకరణం చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం గొప్పగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని విద్యలో అందరికీ సమాన, ఉన్నత అవకాశాలు కల్పించేందుకు వనపర్తిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. విశ్రాంత ఐ. ఏ.ఎస్ సూచనల మేరకు ప్రతి ఒక మండలంలో కార్పొరేట్ స్థాయిలో ఒక గొప్ప పాఠశాలను ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల నుండి విద్యార్థులను తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి

**- నివాళులర్పించిన మండ్ల దేవన్న**
**మండ్లదేవన్న నాయుడు**
**వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు పేర్కొన్నారు. అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఇవాళ వనపర్తి తు పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు."ఈ సందర్భంగా దేవన్న నాయుడు ఆయన మాట్లాడుతూ%ొ% ఈదేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ..కడమంచి శేఖర్, గుజ్జులనరసింహులుతదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్నగర్ నందుడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి




హుజూర్ నగర్ ఏప్రిల్ 13 నిజం చెపుతాం న్యూస్ ఉత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1%ఒ%2 ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్ బాలరాజు మరియు బి నాగార్జున గారు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి, స్మరించుకొని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని ప్రతిజ్ఞ పూనటం జరిగింది. మన భారత దేశాన్ని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అమలు పూర్వము,అమలు తర్వాత అన్నట్లుగా రెండుగా చూడవచ్చు అని కళాశాల కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు గారు కొనియాడారు. అదేవిధంగా అంబేద్కర్ జీవితాంతం అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కళాశాల ఎగ్జామ్ కంట్రోలర్ డాక్టర్ నగేష్ దూపటి మరియు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ హుజూర్నగర్(199) జాక్టో సైదా నాయక్ గారు ప్రస్తావించారు .ఈ కార్యక్రమానికి కళాశాల సీనియర్ అసిస్టెంట్ యోగి గారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తాన్ని పంచుకోండి మీ ఆరోగ్యాన్ని పెంచుకోండి అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు నందిపాటి గురవయ్య



నెరేడుచెర్ల ఏప్రిల్ 14 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంకల్ప ఆర్గనైజేషన్ వారి సహకారంతో తలేసేమియా సోకిన చిన్న పిల్లల రక్తదాన సహాయం కోసం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగినది అనంతరం గురవయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువకులు మరియు 60 సంవత్సరాల లోపు ఆరోగ్యవంతులైన ఎవరైనా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చు ఈ విధంగా మనం సంవత్సరానికి రెండుసార్లు చేసిన మన దేహంలో కూడా రక్తం శు భ్రపడుతుంది మరియు చెడు కొలెస్ట్రాల్ పెరగదు ముందు తరంలో గుండెపోటులు కూడా రాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఇకనుండి అయినా ప్రతి ఒక్కరూ ఈ రక్తదానంపై అవగాహన పెంచుకొని ఎవరికైనా అవసరం ఉన్న సమయంలో రక్త దానం చేయాలని ప్రజలకు సూచించారు అదేవిధంగా రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం సంకల్ప ఆర్గనైజింగ్ వారు వారికి సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మిత్రుల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నెరేడుచెర్ల ఏప్రిల్14 నిజం చెపుతాం న్యూస్: ఇటీవల ప్రమాద శాత్తు మరణించిన స్నేహితుని కుటుంబానికి ఆయన వెంట చదువుకున్న టెన్త్ క్లాస్ మిత్రులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి కి చెందిన వట్టే నాగరాజు గత పది రోజుల క్రితం మరణించాడు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన మన వెంట చదువుకున్న 2004 టెన్త్ క్లాస్ మేట్ ఫ్రెండ్స్ అంతా కలిసి 24 వేల రూపాయలను జమచేసి సోమవారం ఆయన నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. అలాగే పిల్లల చదువుకు కూడా తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు మాతంగి రామకృష్ణ మాతంగి సైదులు కొత్తపల్లి సైదులు ఇరుగు నాగరాజు ఉన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి




నేరేడుచర్ల, ఏప్రిల్ 14 నిజం చెపుతాం న్యూస్:వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినిపురస్కరించకొ ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసిజయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, తాళ్ల సురేష్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్.మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్, గంట సైదులు, వీరబాబు, కొప్పుల శీను, చింతలచెరువు సైదులు, పొన్నంసుఖేందర్, ఇంజమూరిపున్నయ్య, ఉదయ్, కొదమగుండ్ల నాగరాజు, ఇంజమూరి శ్రీకాంత్, నాగరాజు, ఇంజమూరి వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నెరేడుచెర్ల ఏప్రిల్ 14 నిజం చెపుతాం న్యూస్:**0డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బి. ఆర్.అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డాక్టర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు, ఇంజమూరి శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్, గంట సైదులు, వీరబాబు, కొప్పుల శీను, చింతలచెరువు సైదులు, పొన్నంసుఖేందర్, ఇంజమూరిపున్నయ్య, ఉదయ్, కొదమగుండ్ల నాగరాజు, నాగరాజు, ఇంజమూరి వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**హుజూర్ నగర్ ఏప్రిల్ 14 నిజం చెపుతాం** న్యూస్గోవిందపురం మాజీ 8వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ జైలు ఆధ్వర్యంలోఅంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాల మహానాడు హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటిబాబురావుగోవిందపురంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మాజీ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ - జైలు గార్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, సుమారు 50 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ప్రత్యేకంగా కేక్ కటింగ్ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిదంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ - జైలు మరియు మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అన్నారు భారతరత్న డా॥ భీంరావు రాంజీ అంబేద్కర్ గారు . ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దాం. అంబేద్కర్ గారు కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం భారత రాజ్యాంగ నిర్మాతగా స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందాం. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదాం. ఈ వేడుకల్లో స్థానిక మాల మహానాడునాయకులు, అధికారులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు. అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు రెంటాల నరసింహారావు కోటిమాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఇట్టి మల్ల బెంజిమెన్,ఇట్టి మల్ల శీను, మాల మహానాడు జిల్లా కోకన్వీనర్ గొట్టిముక్కుల రాములు, మండల అధ్యక్షుడు కామల్ల రాజా చింతమల సందీప్, కార్తీక్, దాసరి ధనమూర్తి,రంజిత్,ఇట్టి మల్ల రామకృష్ణ, కిషోర్, వినోద్, ప్రవీణ్, బాబు, వెంకటేశ్వర్లు, పున్నయ్య రాములు పాపారావు తదితరులు పాల్గొన్నారులి

# సీతారామస్వామి దేవాలయం తాళం పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

నెరేడుచెర్ల ఏప్రిల్ 14 నిజం చెపుతాం న్యూస్: 13.04.2025 రోజున రాత్రి సమయములో కమలానగర్, నేరేడుచర్ల నందుగల సీతారామచంద్రస్వామి దేవాలయం గుడి ప్రధాన ద్వారం తాళం పగల పెట్టి గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి అమ్మవారి ఆభరణాలు అయిన 15 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలు మరియు రూ. 20,000/- నగదు దొంగిలించుకొని పోయినారు. ఇట్టి విషయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎడవెల్లి వెంకటరెడ్డి గారు ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.




# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోగలరు

గరిడేపల్లి ఏప్రిల్ 14( నిజం చెపుతాం )నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆర్ సరోజ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు ఆమె దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆమె మాట్లాడు తూ పథకంలో అందుబాటులో ఉన్న యూనిట్లపై అవగాహన పెంచుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సమయంలో వివరాలు సక్రమంగా చూసుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద సమర్పించాలని సూచించారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తుల వివరాలను కులాల వారీగా రిజిస్ట్రార్లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 1300 ల దరఖాస్తులు అందాయని, ఇంకా మిగిలన వాళ్ళు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు గడువు ఈనెల 24 వరకు మరో పది రోజులు పొడిగించినట్లు ఆమె తెలిపారు.



# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటే జానారెడ్డి చరిత్రహీనుడే:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దొనకొండ రమేష్ తుంగతుర్తి ఏప్రిల్ 14 నిజం చెపుతాంమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా జానారెడ్డి అడ్డుకుంటే చరిత్రహీనుడైనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జానారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసిన చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్స్ ది అని, జానారెడ్డి మంత్రి పదవుల కోసం లెటర్స్ సిఫార్సు చేయడం సరికాదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా బరిలో నిలిచి గెలిచారని, తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరు బరిలో లేకపోవడంతో రాజగోపాల్ రెడ్డి సతీమణిని నిలబెట్టి కాంగ్రెస్ పార్టీని కాపాడిన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది అన్నారు. అధికారంలో లేనప్పుడు జానారెడ్డి పార్టీ కోసం ఏం చేశారో చెప్పాలని, జానారెడ్డి కుమారుల రాజకీయ లబ్ధి కోసమే పార్టీని వాడుకున్నారే తప్ప కార్యకర్తలను పట్టించుకోలేదని, జానారెడ్డి కొడుకుల గెలుపు కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ వెన్నంటే ఉన్నది నిజం కాదా అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30సంవత్సరాలుగా ఉన్న నీవు నల్గొండకు ఏం చేయలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.5ల భోజనం చేసి కేసీఆర్ ను మెచ్చుకున్న చరిత్ర జానారెడ్డిది అన్నారు. భువనగిరి ఎంపీగా గెలిచి ఈ ప్రాంతంలోని పేద ప్రజల కోసం, నిరుద్యోగుల కోసం సేవ చేసిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని, మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది కాదని కెపాసిటిని బట్టి వస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జానారెడ్డి పద్ధతి మార్చుకొని రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెర్వీరాల రాములు, వగలగాని దశరథ, కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, నకిరేకంటి అయోధ్య, దాచుపల్లి సతీష్, ఓర్సు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

**- ప్రపంచం గర్వించదగ్గ మేధావి**
**- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి**

గరిడేపల్లి,ఏప్రిల్ 14( నిజం చెపుతాం)భావితరాలకు ఆదర్శ ప్రాయుడు, ప్రపంచం గర్వించదగ్గ మేధావి బిఆర్. అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కొనియాడారు. సోమవారం రోజు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు రాయిని గూడెం గ్రామాల్లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు హాజరయ్యారు. రాయిని గూడెం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఉత్తమ్ కుమార్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయమైన సన్న బియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ కటికం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామంజి, బాల్తూరి సందీప్, పాకాల పరమేష్, షేక్ చాంద్మియా, మాజీ సర్పంచ్ కడప దేవదానం, పలువురు ప్రముఖ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# -మహోన్న తుడు డా.బిఆర్ ఆంబేద్కర్..







**ఆయన ప్రవేశపెట్టిన చట్టాలే.. బడుగు బలహీన వర్గాలకు వరాలు..**
**-ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

చర్ల ఏప్రిల్ 14 (నిజం చెపుతాం) మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన ప్రవేశపెట్టిన చట్టాలే బడుగు బలహీన వర్గాల వరాలని పలువురు వక్తలు కొనియాడారు డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం వివిధ సంఘాలు. పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి సీఐ రాజు వర్మ. ఎస్సై నర్సిరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వివిధ పార్టీల కార్యాలయాల్లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహోన్నతమైన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి. డాక్టర్ అంబేద్కర్ అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎనలేని కృషి చేశారని. ఆయన ప్రవేశపెట్టిన చట్టాలే ఈరోజు పేదలకు వరాలుగా మారాయని అన్నారు అనంతరం మాల మహానాడు. ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్. గాంధీ బొమ్మ. పోలీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్. బిఆర్ఎస్. టిడిపి. బిఎస్పీ. సిపిఎం సిపిఐ. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సింగర్ జ్యోతికి నంది అవార్డు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన గాయని జ్యోతికి నంది అవార్డు లభించింది.. నిన్న విశాఖపట్నం లో నూతన తెలుగు సంవత్సరాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏఎన్ఎస్ 24 టీవీ మరియు వేల గొంతుకల వేదిక ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నంది పురస్కారం అందుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా గాయని జ్యోతి ని శాలువతో సత్కరించారు.. ఎక్కడో మారుమూల గిరిజన ప్రాంతం లో జన్మించి గాయని గా ఎదిగి జీవితం సాగిస్తున్న జ్యోతిని పలువురు అభినందించారు.. మంచి గాయనిగా గుర్తింపు పొందుతున్న జ్యోతి రాబోయే రోజుల్లో మంచి పేరు తెచ్చుకుని, మరి కొన్ని అవార్డ్ లు అందుకోవాలని ఆర్గనైజింగ్ కమిటీ వారు అన్నారు..



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





**- చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మణుగూరు అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవనాన్ నందు మండల అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో రెలితో మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు.రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది.సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని బీఆర్ అంబేద్కర్ వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారి చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందిఅని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# పీడిత వర్గాల విముక్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

– అంబేద్కర్ ఆశయాల సాధనే జాతి కార్యాచరణ కావాలి
– మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: దళిత వర్గాల విద్య, సామాజిక సమానత్వం కోసం, ఉద్యమించి అణగారిన వర్గాల, అభివృద్ధి కోసం పోరాడిన పీడిత వర్గాల విముక్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ.. సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం, అమానవీయ ఘటనలపై అంబేద్కర్ చేసిన పోరాటం అనిర్వచనీయమన్నారు. కులం పునాదుల మీద ఒక నీతిని, జాతిని నిర్మించలేమని కుండబద్దలు కొట్టిన మహనీయుడన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి హృద
యాలలో ఉంటారని అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని ఘంటాపథంగా చెప్పిన మహానీయుడని కొనియాడారు. ఊరూరా కుల, మత, వర్గ విభేదాలకు అతీ
తంగా ఆయన జయంతి నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు అంబేద్కర్ ఆశయాల సాధనే మాదిగ జాతి కార్యాచరణ కావాలని, ఆయన అడుగుజాడల్లో జాతి బిడ్డలందరూ నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్య
త్తుకు దిక్సూచిగా మారిందన్నారు. సమాజంలోని సామాజిక అసమా
నతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించార
న్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని ఉ
ద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోయల రమణయ్య, మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు కన్నెగంటి వేణు, నాయకులు గుగ్గిల మధు, బోయిళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

**- అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన ఎస్పీ.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 14(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆధ్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,లాల్ బాబు,ఎస్సైలు నరేష్,రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజ నిర్మాణ సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



బోనకల్ : ఏప్రిల్ 14 నిజం చెపుతా%శీ%: నవభారత నిర్మాణంలో వివక్ష లేని సమ సమాజ స్థాపన ధ్యేయంగా విలువలతో కూడిన మానవ వనరుల అభివృద్దే ఆశయంగా ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగ రూపకల్పనలో తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కేఎల్ యూనివర్సిటీ ఆచార్యులు యంగల అమరయ్య అన్నారు, సోమవారం ప్రెస్ క్లబ్ వన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధిలో విద్య కీలకము అన్నారు విద్యాభ్యాసం ద్వారా జ్ఞానముతో పాటు సమస్త కార్యములను సాధించవచ్చు అన్నారు, నేటి యువత పెడదారి పట్టకుండా అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన విద్యను అభ్యసించి కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలని గుర్తు చేశారు, రాజ్యాంగఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆనాటి పాలకులతో వివిధ సమావేశాలలో తన వాగ్దాటి వినిపించి ప్రత్యేకమైన హక్కులు సాధించిన ఘనత అంబేద్కర్ దన్నారు అటువంటి మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించడం మన బాధ్యతని గుర్తు చేశారు,మండల విద్యాధికారి డి పుల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం రచనలో అయన కృషి ఎనలేనిదన్నారు,లెక్చరర్ సుధాకర్ మాట్లాడుతూ తన కుటుంబం కంటే పిల్లలకంటే ప్రజాసేవలోనే అయన పాటుపడ్డారని అన్నారు పిల్లలు ఆంగ్లంలో పట్టు సాధించాలన్నారు, బి ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజు ప్రతి పౌరుడు అనుభవిస్తున్న విద్యా రాజకీయ రిజర్వేషన్ లు అయన బిక్షే అన్నారు,ఆంగ్లం లో అనర్గలముగా మాట్లాడిన చిన్నారులను పలువురు అభినందించారు, అనంతరం బస్టాండ్ లో అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి మిఠాయిలు పంచారు,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మండల విద్యాధికారి దామాల పుల్లయ్య, బాజీ షరీఫ్ ఎస్ కే బడే సత్యానందం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు,ఏప్రిల్ 14(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలసి పాల్గొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని,అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని అందరి వాడని అన్నారు.సామాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహానీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారన్నారు.చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు.బేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపర్డెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పురి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంత్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ష రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హాఫిజ్ పేటలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్
న్యూ హాఫిజ్ పేట్ ఏప్రిల్ 14
( నిజం చెపుతాం న్యూస్ )



కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పేట్ నేడు ఏప్రిల్ 14 భరతమాతముద్దుబిడ్డ, ప్రముఖభారతస్వాతంత్ర్యసమరయోధుడు , గొప్పసంస్కర్తలి ప్రపంచమేధావి , బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి , రాజనీతిజ్ఞుడు ఆర్థికవేత్త ,విద్యావేత్త , సంస్కారరత్న , నిత్యచైతన్యశీలి నిరంతరస్ఫూర్తిప్రదాత , ఆదర్శప్రాయుడు , మార్గదర్శి , భారతరాజ్యాంగనిర్మాత భారతదేశమొట్టమొదటిన్యాయశాఖామంత్రి భారతరత్న మాన్యశ్రీ డా.భీంరావ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా మొహమ్మద్ బషీరుద్దీన్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి మరియు టీం సభ్యులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు

మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ దేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి ఎటువంటి బాటలో నడవాలి అనీ

బీద బడుగు బలహీన వర్గాలు పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమాజంలో అందరూ ఒక్కటిగా, దేశం సౌమ్యవాద దేశంగా రూపుదిద్దుకోవడానికి దేశం ఎలా ఉండాలో అని పటిష్టమైన రూపకల్పన చేశారు అందరూ సమాన హక్కులతో సర్వ సమానత్వంతో ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమాజంలో అందరూ ఒకటిగా బ్రతకడానికి ఏమి కావాలని ఒక దూర దృష్టితో ఆలోచన చేసి అందరూ ఆనందంగా జీవించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరికీ ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వజన్మ సుకృతం అని అన్నారు, ఇంత గొప్ప మహనీయుడిని స్మరించుకుంటూ వారి 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్, షేక్ ఖాజా పాషా, బి గోపాల్ నాయక్, మహమ్మద్ అజార్, బి జానయ్య మహమ్మద్ మఖసూద్ తదితరులు పాల్గొన్నారు

# చల్లటి తాగునీరు అందిస్తున్న మంగ మధు ముదిరాజ్..

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
షాద్ నగర్ ఏప్రిల్ 14 (నిజం చెపుతాం )బీ
షాద్ నగర్ పట్టణంలో పరిగి రోడ్ లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆరోగ్యానికి ఉపయోగపడేలా మట్టి కుండల్లో నీరు సహాయపడుతున్నాయి. దీంతో పాటు చల్లటి నీటి వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతాస్థితిలో ఉండే లా, వడ దెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయి. షాద్ నగర్ పట్టణంలో పరిసర ప్రాంతాల నుంచి షాద్ నగర్ వచ్చిన ప్రజలకు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులకు చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తున్నారు, మంగ మధు ముదిరాజ్.
ఈ చలివేంద్రం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రోజు రోజు ఎండలు మండుతున్న తరుణంలో ప్రయాణికులకు, వాహనదారులకు చలివేంద్రాల చల్లటి నీటి ద్వా రా ఉపశమనం పొందుతున్నారు. మంగ మధు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ




శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, చల్ల శ్రీకాంత్ రెడ్డి, మురళీమోహన్, తుపాకుల శేఖర్, నల్లమోని శ్రీధర్, బాలరాజు గౌడ్, ముబారక్ అలీ, దగ్గు శ్రీనివాస్ యాదవ్, మన్నే రవి, నీరటి వాసు, రాజమోని నర్సింగ్ రాజ్,రాజమోని జగదీష్,మన్నుపటి ప్రదీప్, గంగమని సత్తయ్య, బూర్గుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

వంగూర్ ఏప్రిల్ 14 (నిజం చెపుతా%శీ)%నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం చౌదర్పల్లి గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ సెక్రటరీ గంగారాం ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సెక్రెటరీ గంగారాం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగ నిర్మాత బడుగు




బలహీన వర్గాల ఆశాజ్యోతి, అందరికీ సమాన న్యాయం జరిగే విధంగా కులమత విభేదాలు లేకుండా భారత రాజ్యాంగాన్ని రూపొందించాడని, అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, దుప్పాకుల వెంకటయ్య, ఎద్దుల జగన్ రెడ్డి, వేనుగొండ నిరంజన్, బియ్యపు నరేష్, మహిళలు తవిటి చంద్రమ్మ, మబ్బు బాలకృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ శతజయంతి వేడుకలు...



గండిపేట్, ఏప్రిల్ 14 (నిజం చెపుతాం): భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని వాడవాడలో ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం గొల్లబస్తి పెన్షన్ పుర ప్రాంతంలో గోల్కొండ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గంపల సతీష్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, ఆర్థిక, సామాజిక తత్వవేత్త, భారత దేశానికి దశ, దిశ చూపిన మార్గదర్శి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. అను గారిన కులం నుంచి ప్రపంచస్థాయికి ఎదిగిన మహా గొప్ప నాయకుడని అన్నారు. విద్యార్థి దశ నుంచే అంబేద్కర్ పోరుబాటలో పయనించారని తెలిపారు. అనంతరం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు లు మాట్లాడుతూ రాజ్యాంగ రచన, భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా డాక్టర్. అంబేద్కర్ పనిచేశారని గుర్తు చేశారు. ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగి, అనుగారిన వర్గాలకు మార్గదర్శకంగా నిలిచిన మహానుభావుడు అంబేద్కర్ అని తెలిపారు. ఇప్పటికీ దేశ, విదేశాల్లో పరిపాలకులు అంబేద్కర్ మార్గం ఆలోచనా విధానం ఆచరిస్తున్న తరుణమిది తెలిపారు. అనంతరం ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల గోవర్ధన్ రావు, అర్జున్ కుమార్ లు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు అయిన 14 ఏప్రిల్ ఇంటర్నేషనల్ నాలెడ్జ్ డేగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగిందని కొనియాడారు. కెనడా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి నిర్వహించడానికి అక్కడి ప్రభుత్వం నిర్ణయించడం భారతీయులముగా మనమందరం గర్వించాల్సినదని చెప్పారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, జేన్న సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర న్యాయశాఖ మంత్రి తోపాటు రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా నియమితులయ్యారని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల 11 నెలలు కష్టపడి రాజ్యాంగ రచన చేసి నవభారతాన్ని నిర్మించారని వారు తెలిపారు. వ్యక్తి స్వేచ్ఛను గౌరవిస్తూ వన్ ఓట్ వన్ వ్యాల్యూ అనే స్వేచ్ఛ కల్పించి అందరికీ ప్రాథమిక హక్కులు సమానంగా ఉండాలని రచన చేసిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లంగర్ హౌస్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆయన అడుగుజాడల్లోనే నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మాడ్గుల ఏప్రిల్ 14(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు కొలుకులపల్లి,ఇర్విన్,పాత బ్రాహ్మణపల్లి,నాగిళ్ల,గిరి కొత్తపల్లి,కలకొండ,చంద్రయన్ పల్లి వీటితోపాటు మండలంలోని తదితర గ్రామాలలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు కోల్కులపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి,అప్పారెడ్డిపల్లిలో ఎన్ఆర్ఐ శ్రీధర్ గోవింద్,ఆర్కపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్ళు తిరుపతిరెడ్డి,పాత బ్రాహ్మణపల్లిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా,ఇర్విన్ లో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వీటితోపాటు మండలంలోని తదితర గ్రామాలలో పార్టీలకు అతీతంగా నాయకులు,అంబేద్కర్ అభిమానులు, వివిధ సంఘాల నాయకులు జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు



# అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి

మాడ్గుల ఏప్రిల్ 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ పడిపూజ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు అయ్యప్ప భక్తుడు ఎరుకలి శివకుమార్ గౌడ్ చెప్పారు.ఈ పూజ కార్యక్రమంలో నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,ఆఇళ్ళ శ్రీనివాస్ గౌడ్, పాలకూర్ల యాదయ్య గౌడ్, సూదిని శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రవి కుమార్ యాదవ్ చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ..

రిలింగంపల్లి, ఏప్రిల్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివి జన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆధ్వర్యంలో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్,



కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు జి.హనుమంతు, శేఖర్ దాసు, మరియుబేడ బుడగ జంగం జన సంఘం నాయకులుకప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని పాఠ్యంశాంగా చేర్చాలి

## బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహన వాడ వాడల ఎగిరిన నీలి జెండా

తలమడుగు ఏప్రిల్ 14(నిజం చెపుతాం): తలమడుగు మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో దళిత సంఘాలు యూత్ అసోసియేషన్ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జయంతి నీ నిర్వహించారు.చదువు ద్వారానే మనిషి అన్నింటిని జయించగలడని నిరూపించి సింబల్ అఫ్ నాలెడ్జి గా వెలుగొందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి నీ వాడ వాడల అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఏ ఊరు చూసిన నీలి తోరణాలతో అంబేద్కర్ అభిమాన ఫ్లెక్సీలతో కనువిందు చేశాయి. తలమడుగు మండల కేంద్రం లో బ్లూ భీమ్ యూత్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నీ నిర్వహించారు అయన చిత్రపటానికి పూలు అర్పించి జై భీమ్ నినాదాలు చేశారు ఈ సందర్బంగా బ్లూ భీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ మాట్లాడుతూ మనుషులు పుడుతు ఉంటారు చస్తూ ఉంటారు కానీ చరిత్ర లో తన కంటే ప్రత్యేక స్థానం సంపాదించునే వారు చాలా అరుదు ఆ చరిత్ర లో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని పొందిన మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ రాంజీ అంబేద్కర్ కు మాత్రమే సాధ్యం అయ్యిందని అన్నారు. జయంతి అంటే దండం వేసి దండం పెట్టడం కాదు సామజిక మధ్యమాలలో స్టేటస్ పెట్టి చేతులు దులుపుకోవడం కాదని నిరంతరం అయన ఆశయాలు అనుగుణంగా కుల వివక్ష వర్ణ వివక్ష కు వ్యతిరేకం గా పోరాటాలు చేస్తూనే ఈ దేశ ప్రజలకు అందించిన మహా గ్రంథం రాజ్యాంగన్ని కాపాడుకోవడానికి సిద్ధం గా ఉండాలని పిలుపినిచ్చారు కొంత మంది అయన ఈ దేశ ప్రజలకు చేసిన సేవలను గుర్తించకుండా కేవలం ఒక జాతి ప్రతినిధి గా కుల నాయకుడు గా ముద్ర వెయ్యడం చాలా బాధాకరం అయన గురించి తెలియాలంటే ముందు అయన చరిత్ర ను తెలుసుకోవాలని ముఖ్యం గా రాబోయే తరాలకు దిక్షుచి గా నిలవడం కోసం అయన జీవితాన్ని పాఠశాలలో పాఠ్యశంగా చేర్చాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు సంజీవ్ అరవింద్ శివకుమార్ శ్రీకాంత్ శివమణి సతీష్ జైపాల్ అఖిల్ వంశీ దళిత సంఘాల సభ్యులు దేవన్న శశి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ బడి ముద్దు - ప్రైవేటు బడి వద్దు

మాడ్గుల ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)మాడ్గులమండలంలోని కలకొండ గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యువత వినూత్నంగా పాఠశాలల కరపత్రాలను విడుదల చేసి ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఇరువురు కలిసి సంయుక్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపుతున్న తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేస్తున్నామని సాయంత్రం వేల పాఠశాల అయిపోయిన తర్వాత సాయంత్రం 4నుండి 5 గంటల వరకు విలువలబడి నిర్వహిస్తూ విద్యార్థులలో నైపుణ్యతలు పెంచే కార్యక్రమం నిర్వహించడంహా జరుగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళారెడ్డి,వెంకటేష్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ కుమార్ గ్రామ యువత పులి కొండల్, పున్న సతీష్,బూరెల శివలింగం,పులి శ్రీశైలం,



పల్లె రాజు,నాగిల్ల లక్ష్మయ్య,డొంకిరాజు,కలకొండ రాములు,నాయిని రాజు , నాయిని రవి,డోంకి రజినీ కాంత్,శ్రీను,పులి గణేష్,పులి శివ,యాదయ్య,సత్తయ్య, జాంగిర్,తిరుపతయ్య పాల్గొన్నారు.

# కుల వర్ణ వివక్ష ను ఎదురించిన ధీశాలి

## - కేవీపీస్ జిల్లా కార్యదర్శి రెంజర్ల ప్రవీణ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి :జాందాపూర్ గ్రామం లో స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో ప్రపంచం మేధావి అంబేద్కర్ గజయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా జెండా అగురవేసి అంబేద్కర్ ఫోటో కి పువ్వులు వేసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిపారు మిఠాయి లు పంచి అంబేద్కర్ కి నివాళులు అర్పించారు ఇందులో కేవీపీస్ జిల్లా కార్యదర్శి రెంజర్ల ప్రవీణ్, మరియు యూత్ అధ్యక్షులు గంగన్న సభ్యులు ఆశన్న దేవన్న స్వామి నారాయణ దత్తు ఉషన్న తదితరులు పాల్గొన్నారు అదే విదంగా.బేలలో అంబేద్కర్ 134వ జయంతి ని యస్సి కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా యూత్ అధ్యక్షులు అడ్డికి సునీల్ కుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాత్రి పగలు కష్ట పడి రాజ్యంగా న్ని రాసి మనకీ సమాన హక్కులని కల్పించి మరియు అంటరాన్ని నిర్ములించడానికి అహర్నిషలు కృషి చేశిన మహాను



భావులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ కుంటాల రాకేష్ బొల్లి నారాయణ్ నితిన్ బంటీ అవినాష్, నవనీత్ మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా ప్రయాణిద్దాం

## - తలమడుగు మండల ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి నిర్వహన

తలమడుగు ఏప్రిల్ 14( నిజం చెపుతాం): రాజ్యాంగం నిర్మాత అణగారిన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు నిర్వహించారు.మండల కేంద్రం లోని ఎమర్వో ఆఫీస్ లో ఎమర్వో రాజ్ మోహన ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమర్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరే అందరి వాడు అని ఈ దేశం లో అందరి చేత గౌరవింప బడే మహనీయుడు అంబేద్కర్ అయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్ ఆపరేటర్ హరీష్ తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు అలాగే ఎంపీడీఓ ఆఫీస్ లో




ఎంపీడీఓ శేఖర్ ఆధ్వర్యంలో వైభవం గా అంబేద్కర్ జయంతి నీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎంపీవో వినోద్ కుమార్ రమేష్ రెడ్డి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తలమడుగు గ్రామ పంచాయతీ సెక్రటరీ గజానాన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ కు పూలు అర్పించి అయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన నర్సింగ్ రావు పల్లి గ్రామ ప్రజలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ ఏప్రిల్ 14 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో డాక్టర్ బి అంబేద్కర్ జయంతి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమం గ్రామ ఎస్సీ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో జరుపుకున్నారు అంబేద్కర్ ఎస్సీ కమిటీ అధ్యక్షులు సాయిలు సమక్షంలో ఈ కార్యక్రమము జరుపుకున్నారు మరియు ఈ కార్యక్రమంలో ఎ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ జగన్ గారు మాట్లాడుతూ సోమవారం నర్సింగరావు పల్లి లో గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చి ఘనంగా జయంతి పండుగలా గ్రామ ప్రజలు జరుపుకున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక సమానత్వం వైపు నడిపించిన ఘనత యోధుడు అని చెప్పాడు ఈ కార్యక్రమంలో ఎస్సి లు చాలా పెద్ద ఎత్తున నిర్వహించారు అన్న ప్రసాదం పెట్టారు



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించిన జిల్లా విద్యాశాఖ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(నిజం చెపుత)సోమవారం రోజు డాక్టర్హౌ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిహౌ జయంతిని ఘనంగాహౌ జిల్లా విద్యాశాఖ కార్యాలయంహౌనారాయణపేట లోహౌనిర్వహించడం జరిగిందిహౌఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శ్రీ నాగార్జున మాట్లాడుతూహౌభారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా జీవితాన్ని ప్రారంభించి సంఘసంస్కర్తగా నాటి సమాజంలోని అంటరానితనం కులవివక్షత నిర్మూలనకు విశేషమైన కృషిచేసి భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని రాజ్యాంగ సభలో కీలకమైన సభ్యులుగా ఉండి రాజ్యాంగ రచన సంఘానికి నేతృత్వం వహించి అత్యుత్తమైన శ్రేష్టమైన రాజ్యాంగాన్ని అందించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదగడంలో రాజకీయవేత్తగా మరియు స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగాన్ని అమలు చేయడంలో గొప్ప చతురత ప్రదర్శించారు. లిబడుగు బలహీన వర్గాలు అభివృద్ధిలో భాగస్వాములయ్యే విధంగా ఓటు అనే ప్రజాస్వామ్య హక్కును అందించి అణగారిన వర్గాలను అధికారానికి చేరువ చేయడంలో విశేషమైన కృషి చేశారు రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరుడికి న్యాయమైన రీతిలో అందాలని బాబాసాహెబ్ కలలను నిజం చేసేందుకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలోహౌ జిల్లా విద్యాశాఖ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఉదయభానుహౌజిల్లా సైన్స్ అధికారి హెచ్హౌభాను ప్రకాష్హౌహౌపి ఎస్ ఓ సురేష్హౌజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహౌపిదిరిపాడు ప్రధానోపాధ్యాయులుహౌహౌబాలకిష్టప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుహౌ ఉట్కూర్హౌస్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్హౌసాయినాథ్హౌమరియు జిల్లా పరిషత్ ఉ%త్ర%న్నత పాఠశాల జాజాపూర్ స్కూల్ అసిస్టెంట్ హిందీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 14 (నిజం చెపుతాం)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, సర్వే ఆఫ్ ఇండియా దగ్గర జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం టిఆర్ఎస్ భవన్ లో కేటీఆర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత తో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కేటీఆర్ కు అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించడం జరిగింది తదుపరి అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,



మాట్లాడుతూ సమ సమాజ స్థాపికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు. కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం



అధ్యక్షులు కొండ్రు రాములు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగరావు, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ఎడ్ల పరమేష్, గొరిగే ఐలేష్ ,బొల్లం లక్ష్మణ్, రామచందర్, బంటి గౌడ్ మొదలగు వారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( నిజం చెపుతాం)అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన జ్ఞాన జ్యోతి.దేశ గమనానికి ప్రతిబింబం..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జమ్మిగడ్డ లో మరియు కుషాయిగూడ మార్కెట్ వెనుకాల స్వశక్తి ఇండస్ట్రీస్ వద్ద డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని టి ఎస్ ఐ ఐ సి కాలనీ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ మల్లాపూర్ ఈసీఐఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈసీఐఎల్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అని ఆయన అన్నారు.భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అని అధ్యాపకుడిగా,



ఆర్థికవేత్తగా పని చేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు అని ఆయన చేసిన విశేష కృషికి ఆయన పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి" గా జరుపుకోవడం గర్వించతగ్గ విషయం మరియు అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్



రెడ్డి , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి మహేష్ గౌడ్ మనెమ్మా , రహీమ్ , గగన్ ,కుమార స్వామి ,చక్రపాణి గౌడ్ అనిల్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 2006 .2007



### - ఎస్ఎస్సి బ్యాచ్ ఉరకొండ పేట . ఊరుకొండ మండల్

ఏప్రిల్ 14 (నిజం చెపుతాం )పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించుకున్నారు విద్యార్థులు అందరూ కలిసి తమ తీపి గుర్తులు గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందంగా ఎంతో అలహాదంగా గడిపారు పూర్వ విద్యార్థుల సమ్మేళనకు గురువులందరినీ స్వాగతం పలికి గురువులందరికీ పూలమాలలు వేసి శాలువలు కప్పి సల్మానం చేశారు గురువులు తమ జీవితంలో ఎంతో మందిని విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నంత స్థాయికి ఎదగడానికి సహాయపడుతూ తమ మాత్రం అక్కడే ఉండి సమాజానికి సేవలు చేస్తున్నటువంటి గురులందరికీ పూర్వ విద్యార్థులందరూ కలిసి పాదాభివందనాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదయ్య గౌడ్ పిడి. చంద్రమౌళి మ్యాథ్స్. సుధాకర్ సైన్స్. చంద్రారెడ్డి తెలుగు. సంపత్ కుమార్ ఫిజిక్స్. లలిత తెలుగు. సుజాత ఫిజిక్స్. ఎండి అత్తరు హుస్సేన్ హిందీ గురువులందరు పాల్గొని పూర్వ విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది

# గణేష్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన -తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తనిజం చెపుతాంక )డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతు "డాక్టర్ అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక సమానత్వం వైపు నడిపించిన ప్రబుద్ధ తాత్వికుడు. ఆయన అందించిన రాజ్యాంగం మన దేశ ప్రజలందరికీ హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ అనే విలువలను బలపరిచే అద్భుతమైన పథకపత్రం. ఆయన జీవిత తపన, నిస్వార్థ పోరాటం ప్రతి ఒక్కరికి



స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను, భావజాలాన్ని యువతలోకి తీసుకెళ్లడం అవసరం. అంబేద్కర్ కలలు కన్న సమాజ నిర్మాణమే నిజమైన నివాళి."తుంగతుర్తి రవి ఈ కార్యక్రమాన్ని పీర్జాదిగూడ ప్రజల మధ్య అంబేద్కర్ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో నిర్వహించినట్లు తెలిపారు. ఆయన పిలుపు మేరకు పీర్జాదిగూడలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్‌లు, యువజన కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్, ఎస్సీ /ఎస్టీ /బీసీ/ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురించి జాతీయస్థాయి ఆన్లైన్ క్విజ్ విశేష స్పందన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 14 నిజం చెపుతాంక)భారతరత్న, భారత రాజ్యాంగ పిత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు రాజనీతిశాస్త్ర విభాగాలు సంయుక్తంగా జాతీయస్థాయి ఆన్ లైన్ క్విజ్ ని నిర్వహిస్తూ, ఆన్ లైన్ సర్టిఫికేట్లు అందిస్తుండటంతో విశేష స్పందన లభిస్తుందని ప్రిన్సిపాల్ గారు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా.పి.విజయ్ కుమార్, ఎస్ఎంసిచైర్మన్ నాగేశ్వర్రావ్, డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు, సూర్యదీప్త రెడ్డి, షకీలా, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి అంటే నైతికాభివృద్ధే అన్న అంబేద్కర్ మాటలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించగా అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు పాటలు పాడారు.

## ఉప్పల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( నిజం చెపుతాం) ఉప్పల్ ఏరియా పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా శాంతి ఐక్యత కొరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సీదార్ల జాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దారుణాన్ని అరికట్టాలని ముఖ్యంగా ప్రవీణ్ పగడాలపై జరిగిన దాడిని త్వరితగతిన నిజం తేల్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రామంతపూర్ ఎల్బీనగర్ హబ్సిగూడ పాస్టర్స్ ప్రతినిధులు బిషప్ విల్సన్ సింగం రెవరెండ్ ప్రభాకర్ జీకే బాబు బీసీ కే దేవదానం పాస్టర్ సత్యం బిజెపి క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ గురించి ముఖ్య కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 14(నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణంలోని షెట్కర్ ఫంక్షన్ హాల్లో నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ సర్పంచ్లు సంగప్పా,వెంకటేశం,రాజు, సల్మాన్, కృష్ణ, ప్రసాద్,జైపాల్ రెడ్డి,సాయిలు,రవీందర్,మాజీ ఎంపిటిసిలు భూపాల్,రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, అంజా గౌడ్,మల్గొండ,నాయకులు లక్ష్మణ రావు, శ్రీనివాస్, మచ్చేందర్ ముదిరాజ్,పోచయ్య,జైపాల్,రాములు,సురేష్,శంకర్ నాయక్, సాయ గౌడ్,ఇస్మాయిల్, అబ్బా పటేల్, రాజీరెడ్డి, శ్రీధర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తజనిజం చెపుతాం) చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సమితి – చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని, అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులతో ముందుకు సాగడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్,మల్యాల సతీష్ జిల్లా ఎస్ సీ మోర్చ కార్యదర్శి శామీర్పేట చంద్రయ్య,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ అజయ్ గుప్తా,ఎస్ సి మోర్చ డివిజన్ అధ్యక్షుడు దాసరి యాదగిరి పాల్వంచ విఠల్,ఆలె నరేంద్ర తిరుపతి సత్యనారాయణ తెలంగాణ సంపత్ రామరాజు యాదవ్,పుప్పాల వెంకటేష్ పలుగుల యాదగిరి జెర్రిపోతుల బాల కిషన్ ,తాటికంటి కిరణ్, కనుకుంట్ల అనిల్, చందన్ ఠాకూర్, ఆంజనేయులు తో పాటు పలువురు పాల్గొన్నారు